ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త
సోమవారం 22, జులై 2024 16 పేజీలు



# భద్రాద్రి వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి

## మొదటి ప్రమాద హెచ్చరిక దాటి ప్రవాహం

- నేడు రెండవ ప్రమాద హెచ్చరికకు అవకాశం ?
- తాలిపేరులోకి భారీగా వరద నీరు
- 25 గేట్లు ఎత్తిన ప్రాజెక్టు అధికారులు
- జిల్లా అధికార యంత్రాంగం అలెర్ట్



**భద్రాచలం, ప్రభాతవార్త :**
భద్రాచలం ఏజెన్సీలో గోదావరి కన్నెర్ర చేసింది. మొదటి ప్రమాద హెచ్చరికను దాటి ప్రవహరిస్తుంది. ఆదివారం ఉదయం 10 గంటలకు 35.80 అడుగులు ఉన్న గోదావరి మధ్యాహ్నం 12 గంటలకు 35.90 అడుగులకు చేరుకుని రాత్రి 10 గంటలకు 44.4 అడుగుల వద్ద

# ఘోర రోడ్డు ప్రమాదం

- అతివేగంగా ఆటోని ఢీ కొట్టిన కారు
- ముగ్గురు మృతి.. మరో ముగ్గురికి తీవ్ర గాయాలు
- క్షతగాత్రులను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించిన పోలీసులు
- మృతులు ముగ్గురు ఎన్‌టీఆర్ జిల్లా వత్సవాయి మండలం కన్నెవీడు వాసులు
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన సీఐ

**మధిర(చింతకాని), జూలై 21,, ప్రభాతవార్త :**
చింతకాని మండల పరిధి లోని జగన్నాధపురం గ్రామ సమీపంలో ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు అక్కడకక్కడే మృతి చెందగా ఒక మహిళకు రెండు కాళ్ళు





# పెదవాగు విపత్తుపై ఉలిక్కిపడ్డ కేంద్రం

- రంగంలోకి నేరుగా "ఎన్‌సిడిఎస్"
- జాతీయ డ్యామ్‌సేఫ్టీ చట్టానికి నిప్పుపెట్టారు
- అందుకే ప్రాజెక్ట్ కొట్టుకు పోయింది
- బాధ్యులైన ఇంజనీర్లపై క్రిమినల్ కేసులు
- కోటిన్నర అక్రమంపై విచారణకు అవకాశం

వివరాలు 16 లో..















# భద్రాద్రి వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి ...!

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రవహిస్తుంది. భద్రాద్రి వద్ద గోదావరి 44 అడుగులు దాటి ప్రవహిస్తుండడంతో జిల్లా అధికార యంత్రాంగం మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేసింది. 48 అడుగులు దాటితే రెండువ ప్రమాద హెచ్చరికను జారీ చేస్తారు. సోమవారం ఉదయం రెండవ ప్రమాద హెచ్చరికను గోదావరి దాటుతుందా ..? లేదా అన్నది వేచి చూడాల్సిందే. ఇదిలా ఉండగా ఆదివారం కూడా భద్రాద్రికొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా కుండపోత వర్షాలు కురిసాయి. భద్రాచలం ఏజెన్సీకు ఎగువ భాగాన ఉన్న ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో కూడా భారీగా వర్షాలు పడ్డాయి. మరోవైపు మహారాష్ట్రలో కూడా వర్షాల జోరు ఉండడంతో వరద నీరు దిగువ భాగానికి చేరుకుంటూ ఉండడంతో భద్రాచలం ఏజెన్సీ జలమయం అయింది. పేరూరు వద్ద గోదావరి మెల్లగా పెరుగుతోంది. దుమ్ముగూడెం వద్ద కూడా గోదావరి ఉధృతి బాగానే ఉంది. ఇదిలా ఉండగా చర్ల మండలం తాలిపేరు ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు చేరుకుంది. దీంతో ప్రాజెక్టు అధికారులు, ప్రాజెక్టులో మొత్తం 25 గేట్లు రెండు అడుగుల మేర పైకి ఎత్తి 69,520 క్యూసెక్కుల వరద నీటిని దిగువ భాగానికి విడిచి పెట్టారు. భద్రాచలం వద్ద గోదావరి ఉధృతి పెరగడంతో రామాలయం కరకట్ట స్నానఘట్టాలు నీటమునిగాయి. దీంతో భక్తులకు పుణ్యస్నానాలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. కళ్యాణకట్ట వరకు కూడా వరద నీరు వచ్చింది. 2022లో అతిపెద్ద రెండవ వరద 71.50 అడుగులు వచ్చిన విషయం విధితమే. 1986లో 75 అడుగులు దాటి గోదావరి ప్రవహించింది. ఇదే భద్రాచలం వరద చరిత్రలో అత్యధిక వరద రికార్డుగా ఉంది. అయితే ప్రస్తుతం బాగానే వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో 2,3 ప్రమాద హెచ్చరికలను దాటి గోదావరి ప్రవహిస్తే భద్రాచలం ఏజెన్సీ ప్రాంతం పూర్తిగా జలమయం అయ్యే అవకాశం ఉంది. మరోవైపు భద్రాద్రి దిగువన ఉన్న కూనవరం శబరి కూడా ఉధృతంగా ఉంది. పోలవరం బ్యాక్ వాటర్ కూడా భద్రాచలం వరకు వస్తోంది. ఇప్పటికే ఆంధ్రలోని కూనవరం, వీ.ఆర్.పురం, చింతూరు మండలాల ప్రధాన రహదారిపైకి వరద నీరు చేరుకోవడంతో తెలంగాణ, ఆంధ్ర, ఛత్తీస్‌ఘడ్, ఒడిస్సా రాష్ట్రాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మూడవ ప్రమాద హెచ్చరికను దాటి గోదావరి ప్రవహించినట్లు అయితే ఇక పూర్తిగా భద్రాచలం ఏజెన్సీ జలదిగ్బంధంలో చిక్కుకునే అవకాశం ఉంది. వరదలు పొంగి పొర్లుతున్న నేపథ్యంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో అప్రమత్తం అయ్యి గోదావరి ప్రభావిత మండలాల్లో ప్రజలను అలెర్ట్ చేశారు. ఇప్పటికే జోనల్, సెక్టోరియల్ అధికారులు గోదావరి ప్రభావిత ప్రాంతాలలో నిర్వాసితులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. గోదావరి ముందస్తు రక్షణ చర్యలపై అధికార యంత్రాంగం నిమగ్నం అయ్యి ఉంది. జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజలకు తగు సూచనలు, సలహాలు అందజేస్తూ రక్షణ చర్యలు చేపడుతున్నారు. మరోవైపు రాష్ట్ర మంత్రులు, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా అధికార యంత్రాంగానికి ఫోన్ చేసి వరద ప్రభావిత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ముందస్తుగా నిత్యావసర వస్తువులను అందుబాటులో ఉంచుకోవాలని, అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచుకోవాలని, వైద్యులను అందుబాటులో ఉంచుకోవాలని, మెడికల్ పరంగా అవసరమైన కిట్లను సిద్ధం చేసుకోవాలని ఇప్పటికే సూచించడం జరిగింది. ప్రజలు కూడా అనవసరంగా వరద ప్రాంతాల్లోకి వెళ్లవద్దని, వాగులు, వంకలు దాటవద్దని, ప్రభుత్వం సూచిస్తోంది. భద్రాచలం వద్ద కరకట్టల స్లూయిస్‌లను సైతం రక్షణ చేపట్టేందుకు తగు చర్యలు తీసుకున్నారు. ఎప్పటికప్పుడు నీటిని గోదావరిలోకి మళ్లించేందుకు మోటార్లను సిద్ధం చేశారు. భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. ఫారెస్టు డిపార్టుమెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పొదెం వీరయ్య వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలకు తగు సూచనలు, సలహాలు అందజేశారు. ఏదేమైనా ఈ సారి గోదావరి ఉగ్రరూపం దాల్చితే పరిస్థితి ఏమిటి అన్న ఆందోళన సర్వత్రా వినిపిస్తుంది. ఇప్పటికే భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల వెనుక ఉన్న అసంపూర్తి కరకట్ట నిర్మాణాన్ని ఇటీవల చేపట్టారు. నిర్మాణ పనులు ఇంకా కొనసాగుతున్నాయి.




## అత్యవసరమైతే తప్ప బయటికి రావొద్దు

**- జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**

**కొత్తగూడెం క్రైం, జూలై 21 - ప్రభాతవార్త:**

జిల్లాలో భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు, నదుల వద్ద ప్రవాహం అధికంగా ఉందని, ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రావొద్దని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఒక ప్రకటనను విడుదల చేశారు. జలాశయాలు, చెరువులు, వాగుల వద్దకు సెల్ఫీలు దిగడానికి చేపలు పట్టడానికి ఎవరు వెళ్లకూడదని విజ్ఞప్తి చేశారు. వరద నీటితో ప్రమాదకరంగా మారిన రోడ్లను దాటకూడదని, యువకులు ఫోటోల కోసం, ఈతలు కొట్టడానికి వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. విపత్కర సమయాల్లో డయల్ 100కు ఫోన్ చేసి తక్షణమే పోలీసులకు సహాయం పొందాలని అన్నారు. ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా భద్రాచలం వద్ద గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తుందని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

## పాతకొత్తగూడెం ఎస్సీ కాలనీ పేదలకు అండగా ఉంటాం

**కొత్తగూడెం, జూలై 21 - ప్రభాతవార్త:**

పాతకొత్తగూడెం ఎస్సీ కాలనీ కుటుంబాలకు సీపీఐ అండగా ఉంటుందని ఆపార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా పునరుద్ఘాటించారు. పట్టణంలోని పాత కొత్తగూడెంలోని ఎస్సీకాలనీని ఆదివారం సీపీఐ బృందం సందర్శించి కుటుంబాలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వీరికోసం తెలంగాణ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. దళిత కాలనీ పేదలకు నాలుగు దశాబ్దాల క్రితం అప్పటి ప్రభుత్వం పక్కా గృహాలు మంజూరు చేసిందని, ఈ గృహాలు శిధిలావస్థకు చేరాయన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఇండ్లు బీటలు వారి నివసించే పరిస్థితి లేకుండా పోయిందని, ప్రమాదాలు జరిగే పరిస్థితి ఉండటంతో అధికారులు బస్తీలోని తెలంగాణ పాఠశాలలో పునరావాస కేంద్రం ఏర్పాటు చేశారని తెలిపారు. రిక్షా తొక్కుకొని కూలీ పనులు చేసుకొని జీవించే నిరుపేద కుటుంబాలను ప్రస్తుతం ఉపాధిలేక ఆకలితో అలమటిస్తున్న నిరుపేదలని అనానరు. కాలనీలో సుమారు 50 కుటుంబాల ఇండ్లు శిధిలమై పోయాయని, వారికి వెంటనే పక్కా గృహాలు మంజూరుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి శ్రీనివాసరావు, కిలారు ప్రసాద్, మల్లేష్, పెద్ద వీరయ్య, చల్ల వెంకటేశ్వర్లు, మేకల వెంకటేష్ పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

**(మొదటి పేజీ తరువాయి..)**

విరిగిపోగా మరో మహిళకు ఒక కాలు, ఒక చెయ్యి విరగగా మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతులు ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం కన్నెవీడు గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు. వీళ్ళు ఖమ్మం నుండి స్వగ్రామానికి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుందని వైరా సీఐ సాగర్ తెలిపారు. కన్నెవీడు గ్రామానికి చెందిన కరిసే సుజాత అనే మహిళకు ఇటీవలే 40రోజుల క్రితం ఆరోగ్యం బాగోలేనందున ఖమ్మంలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో అడ్మిట్ అయి ఆపరేషన్ చేయించుకున్నదని ఆమెను చూసేందుకు బంధువులు వచ్చారు. హాస్పిటల్‌కి వెళ్ళి ఆమెని ఆదివారం డిశ్చార్జ్ చేయడంతో ఇల్లందుకు చెందిన ఎస్‌కె పాషా అనే అతని ఆటోని కిరాయి మాట్లాడుకొని కన్నెవీడుకి బయలుదేరారు. ఖమ్మం నుండి జగన్నాధపురం గ్రామ సమీపంలో రాగానే విజయవాడ నుంచి ఖమ్మం వెళ్తున్న టీఎస్4ఎస్‌కె9979 నెంబర్ గల కారు అతివేగంతో వచ్చి ఆటోను ఢీ కొట్టడంతో ఆటో పల్టీ కొట్టటంతో అక్కడికక్కడే ముగ్గురు వ్యక్తులు దుర్మరణం చెందారు. మృతి చెందిన వారిలో చెరుకుపల్లి రాంబాబు (55), చెరుకుపల్లి హైమావతి (50) కరిసే వెంకటరత్నం (58) ఉన్నారు. కరిసే సుజాత అనే మహిళకు రెండు కాళ్ళు విరిగాయి. మరో మహిళ చావాలా శాంతమ్మకు ఒక కాలు, ఒక చెయ్యి విరిగిపోయాయి. ఆటో డ్రైవర్ పాషాకు కాలు విరిగింది. ఆటోలో డ్రైవర్ ఎస్‌కె పాషాతో పాటు 6గురు వ్యక్తులు ఉన్నట్లు వైరా సీఐ సాగర్ తెలిపారు. ఈ ఘటనలో కారుతో పాటు ఆటో కూడా నుజ్జు నుజ్జు అయ్యాయి. క్షతగాత్రులను ఎస్సై నాగులుమీరా ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ఐదుగురు నకిలీ విలేఖరులు అరెస్టు

**- వివరాలు వెల్లడించిన వన్‌టౌన్ సీఐ కరుణాకర్**




**కొత్తగూడెం క్రైం, జూలై 21 - ప్రభాతవార్త:**

స్థానిక సన్యాసిబస్తీలో దాసరి సాంబశివరావుకు దూరపు బంధువు అయిన ఒక మహిళ అక్రమ సంబంధం పెట్టుకుందనే అనుమానంతో తన భర్త కొట్టి చంపినాడు. ఆ విషయంలో వారి కుటుంబ సభ్యులను అక్రమ సంబంధం వలన మర్డర్ చేశారని పేపర్‌లో ప్రచురిస్తామని బెదిరించి వారి దగ్గర ఎలాగైనా సరే డబ్బులు తీసుకోవాలని ఐదుగురు వ్యక్తులు ఆ కుటుంబ సభ్యులపై బెదిరింపులకు పాల్పడ్డారని వన్‌టౌన్ సీఐ కరుణాకర్ తెలిపారు. మృతురాలి కుమారుడు దాసరి కార్తీక్‌కు, శ్రీనివాసాన అనే వ్యక్తి ఫోన్ చేసి రిపోర్టర్ అని చెప్పి మీ తల్లిగారి అక్రమ సంబంధాలు పెట్టుకుందని అందుకే మీ నాన్న మీ తల్లిని చంపాడని పేపర్‌లో ఆ విషయాన్ని రాయకుండా ఉండాలంటే మాకు డబ్బులు ఇవ్వాల్సి ఉంటుందని బెదిరించాడని వివరాలు తెలిపారు. అదే రోజు రాత్రి సుమారు 9 గంటల సమయంలో దాసరి కార్తీక్ ఇంటి దగ్గరకు శ్రీనివాస్, దాసరి సాంబశివరావు, మరో ముగ్గురు వ్యక్తులు రమేష్, రాజేష్, గణేష్‌లు వెళ్లి పత్రికా విలేఖరులమని చెప్పి బెదిరించారు. డబ్బుల కోసం డిమాండ్ చేశారు. కానీ అతను డబ్బులు ఇవ్వకపోవడం వల్ల వారు తిరిగి వచ్చేశారు. అనంతరం బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సదరు ఐదుగురిపై కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు. ఏలూరి రాజేష్‌కుమార్, దాసరి సాంబశివరావు, గుంటూరు శ్రీనివాసరావు, మేకల రమేష్, బదావత్ గణేష్‌లు ముఠాగా ఏర్పడి సామాన్య ప్రజలను డబ్బుల కోసం వేదిస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని, అందుకే వారిని పట్టుకొని విచారించామన్నారు. ఎవరైనా విలేఖరులమని చెప్పి ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులవద్ద పోలీస్ బందోబస్తు

**అశ్వాపురం, జులై 21, ప్రభాతవార్త.**



గత నాలుగురోజులుగా మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. వాటిలో ఉధృతంగా ప్రవహించే గొందిగూడెం సమీపంలోని ఇసుకవాగు తుమ్మలచెరువు సమీపంలోని లోతువాగు వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా వుండేందుకు ముందస్తుచర్యలలో భాగంగా సీఐ అశోక్‌రెడ్డి వాగులవద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరో రెండురోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం వుందని వాతావరణశాఖ తెలియజేయడంతో ప్రజలు అప్రమత్తంగా వుండాలని అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని వాగులు దాటేందుకు ప్రయత్నించవద్దని ప్రమాద స్థలాలు జలాశయాలు చెరువులు నదులు వాగుల వద్దకు వెళ్ళవద్దని తెలిపారు. వర్షంలో ద్విచక్రవాహనాలు జారిపడే అవకాశాలు వున్నందున తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. అత్యవసర పరిస్థితిలో 100కు డయల్ చేయాలని తెలిపారు.

# ఘనంగా భక్తిశ్రద్దలతో గురుపౌర్ణమి వేడుకలు

*వైరా,జులై21,ప్రభాతవార్త:*

వైరా పట్టణంలోని సాయినగర్‌లో ఉన్న సాయిబాబా మందిరం, శ్రీహరిహరసుత అయ్యప్ప క్షేత్రం గండగలపాడు గ్రామం శ్రీషిరిడి సాయిబాబా దేవాలయాల్లో (చిన్న షిరిడి) ఆదివారం గురుపౌర్ణమి వేడుకలు అత్యంత



భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం 6గంటల నుండి కాగడ హారతి విశేష పంచామృత సహిత పండ్ల రసాలు వివిధ నదీ జలాలతో స్వామి వారరికి అభిషేకాలు అలంకారము అర్చనలు శ్రీషిరిడి సాయినాధ హోమము పల్లకి సేవ(చావిడి ఉత్సవం) 12గంటలకు మధ్యాహ్న హారతి నిర్వహించారు. సాయిబాబా మందిరంలో ఉత్సవ విగ్రహానికి వచ్చిన భక్తులచే పాలాభిషేకం నిర్వహించారు. బాబా వారికి లడ్డు వేలంపాట నిర్వహించారు. మందిరంలో అర్చకులు తాటికొండల ఆదిత్య అనంతరామశర్మ, ఆశిష్ పాండే వచ్చిన భక్తులకు గోత్రనామాలతో పూజలు నిర్వహించి గురుపౌర్ణమి విశిష్టతను వివరించారు. వేద



వ్యాసమహార్షి జన్మదినం గుర్తుగా పూర్ణమి అంటారని సృష్టికి ఆధారమైన వేదాలను నాలుగు భాగాలుగా సులభతరం చేసి అందించినందుకు వేద మహర్షి వేదవ్యాసుడు అని పిలవబడతారని తెలిపారు. వ్యాస మహర్షి శ్రీ మహాభారతం భాగవతం అష్టాదశ(18) పురాణాలు రచించారని ముఖ్యంగా హిందువులందరూ గ్రహించాల్సింది. వ్యాసమహార్షి సపనత చిరంజీవులు ఒకరిని విరి అవతారానికి మరణం లేదని వ్యాసపూర్ణమి పర్వదినాన జగద్గురువులు చాతుర్మాస్య వ్రతం ప్రారంభం వేద వ్యాసుని పూజతోనే ప్రారంభిస్తారని తెలిపారు. ఇప్పటికీ ఎప్పటికీ సృష్టిలో జీవించి ఉండే శ్రీవ్యాసమహార్షిని గురుపౌర్ణమి రోజున అందరూ స్మరించాలని పూజించాలని వీరిని ఆరాధించాలని అంతేకాని మన ధర్మానికి సంబంధం లేని గురువులుగా భావించకూడదని, ఈసత్యాన్ని ప్రతిఒక్కరూ పిల్లలకు తెలియజేయాలని తెలిపారు. అదేవిధంగా సోమవారం ఆషాడ బహుళ పాడ్యమి రోజున బావా వారికి 108 కలిశాలతో అభిషేకాలు నిర్వహిస్తామని తదనంతరం మహాపూర్ణాహుతి కలశోద్వాసన మాల దీక్ష విసర్జన పండితుల ఆశీర్వచనం ఉంటాయని తెలిపారు. అనంతరం విచ్చేసిన భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేవాలయాల్లోజరిగే అన్నదాన కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో అన్నప్రసాదం



స్వీకరించారు. అన్నదాన కార్యక్రమాన్ని మందిర కమిటీ చైర్మన్ పొడపాటి నాగేశ్వరరావు ప్రారంభించారు. మందిరంలో జరిగిన లడ్డు వేలం పాటలో దిలాసాగరం నరేష్, మౌనిక దంపతులు పాల్గొని రూ.12116లకు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మందిర కోశాధికారి లగడపాటి బోస్, ఐదో వార్డు కౌనినసలర్ మాదినేని సునీత, తల్లపురెడినడ గోపాలకృష్ణరెడ్డి, మాదినేని దుర్గాప్రసాద్, మిద్దె సుబ్బారావు, చిట్యాల పుల్లయ్య, రంగా సంహాద్రి, గజ్జల కృష్ణమూర్తి, మిట్టపల్లి నర్సింహారావు, నూకల అన్నపూర్ణ, గుంటి పద్మ, రాయల రోజా, రంగార్ఘూన్సి, మాలాధారణ

# బోనాలు ఎత్తిన ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

*వైరా,జులై21,ప్రభాతవార్త:*

వైరా మున్సిపాలిటీ పరిధిలో నాల్గో వార్డులో ఆదివారం అంగరంగ వైభవంగా బోనాలు జాతరకు హాజరై బోనాలు ఎత్తిన శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్, జిల్లా కాంగ్రేస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ద్వారకానగర్ శ్రీకృష్ణ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన బోనాల్లో ఆదివారం తాను పాల్గొనడం చాలా ఆనందంగా ఉంది. ఈ బోనాలు అందరికి ఆయురారోగ్యాలు అందించాలని కోరుకుంటున్నాను అని అన్నారు. అమ్మవారు ఆశీస్సులు ప్రజలందరికి ఉండాలని



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రేస్ కమిటీ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడినడ, పొదిల హరినాధ్, కట్ల రంగారావు, బోళ్ళ గంగారావు, కొప్పురావూరి శబరినాధ్, వైరా నియోజకవర్గయూత్ కాంగ్రేస్ అధ్యక్షులు పమ్మి అశోక్, బిసి సెల్ అధ్యక్షులు



చప్పిడి వెంకటేశ్వరరావు, మూడుముంతల గంగరాజు, వాడపల్లి రామారావు, దార్న రాజశేఖర్, మిట్టపల్లి నాగి, పదిమల పుష్పలత, కట్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే బడ్జెట్‌లో విద్యాభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలి





*కొణిజర్ల,జులై21,ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చే బడ్జెట్‌లో విద్యాభివృద్ధికి అధిక నిధులు కేటాయించి విద్యా వ్యవస్థ అభివృద్ధికి కృషి చేసి దృష్టి పెట్టాలని,ఎస్సీ, ఎస్టీ, బిసి హాస్టల్ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం మెనూ పెంచాలని, ప్రతి వసతిగృహంలో త్రాగునీటి కొరకు ఆర్‌వోఆర్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వరనగ సభ్యులు, వైరానియోజకవర్గం ఇంచార్జి భూక్యా వీరభద్రం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం కొణిజర్ల మండల పరిధిలో గల తనికెళ్ల ఎస్సీ బాలుర వసతిగృహానికి తనికెళ్ల సిపిఎం గ్రామ కార్యదర్శి అన్నవరపు వెంకటేశ్వర్లుతో కలిసి సందర్శించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేసి అక్కడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ గత 9 సంవత్సరాల క్రితం పెంచి మెనూ తప్ప ఇప్పటివరకు పెంచకపోవడంతో నిత్యవసర ధరలు, సరుకులు, విపరీతంగా పెరిగిపోయా యని గుర్తుచేశారు. వచ్చే అసెంబ్లీ సమావేశంలో దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల వసతి గృహాల సమస్యలపై చర్చించి మెనూ పెంచి తగిన స్థాయిలో అభివృద్ధి వరకు నిధులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు. విద్యాభివృద్ధిపై తగిన స్థాయిలో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. బలహీన వర్గాలకు విద్యాభివృద్ధికి కృషి చేయకపోతే భవిష్యత్తులో అసమానతలు తీవ్రస్థాయిలో అంతరాలు ఏర్పడే ప్రమాదం ఉందని, దీనిని ప్రభుత్వం గుర్తించి ప్రభుత్వ విద్యా అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. విద్యార్థులకు అందిస్తున్న మెనూను స్థానిక వార్డెన్ కొత్త వెంకటేశ్వర్లు అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### 5గురు పేకాటరాయళ్ళ అరెస్ట్

*నేలకొండపల్లి, జూలై 21 ప్రభాతవార్త:*

మంగాపురంతండా గ్రామం నందు పేకాట ఆడుతున్న స్దావరం పైన ఆదివారం పోలీసులు ఆకస్మికంగా దాడి చేసి 5గురు పేకాటరాయళ్ళను అరెస్ట్ చేసినట్లు నేలకొండపల్లి ఎస్సై తోట నాగరాజు తెలిపారు. సదరు పేకాటరాయళ్ళ నుంచి రూ.8,100లు నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

### విద్యుత్ ఘాతంతో ఐదు మేకలు మృతి



*దమ్మపేట రూరల్ ,జూలై 21 ప్రభాతవార్త :*

మండల పరిదిలోని నాగుపల్లి పాత గ్రామంలో పిట్టల రాంబాబు కు చెందిన ఐదు మేకలు ఆదివారం విద్యుత్ ఘాతానికి బలై మృతి చెందాయని బాదితుడు పేర్కొన్నారు. ఎప్పటిలాగానే ఉదయం పరిసరాలలోని ఖాళీ ప్రదేశాలలో మేకలను ఆహారం కోసం తీసుకువెళ్లగా ఒక తోట యజమాని తన వ్యవసాయ మోటారుకు చెందిన యల్.టి. తీగలు తగిలి మేకలు అక్కడికక్కడే మృతి చెందాయని బాదిత రైతు ఆవేధన చెందారు.విషయం తెలిసిన వెంటనే ఆర్.ఐ, విద్యుత్ శాఖ ఎ.ఇ., వెటర్నరీ ఇంచార్జి అధికారి కి తెలియజేయగా పోస్టుమార్టం నిర్వహించి పంచనామా చేయనున్నట్లు తెలిపారని అన్నారు. సకాలంలో ప్రభుత్వ అధికారులు స్పందించి నష్ట పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని బాదితుడు కోరుతున్నారు.

### మండలంలో ముగ్గురు పశువైద్యులు, ఇద్దరు పారా వెటర్నరీ సిబ్బంది బదిలీ

*నేలకొండపల్లి, జూలై 21 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి మండలం లోని పశువైద్యశాఖలో పని చేస్తున్న ముగ్గురు వైద్యులు, ఇద్దరు పారావెటర్నరీ సిబ్బందికి బదిలీలు అయ్యాయి. నేలకొండపల్లి పశువైద్యశాలలో సహయ సంచాలకులుగా పనిచేస్తున్న డాక్టర్ బి.శ్రీనివాసరావు జిల్లా పశువైద్యశాలకు బదిలీ పై వెళ్ళారు. జిల్లా పశువైద్యశాలలో పని చేస్తున్న డాక్టర్ ఆర్.శ్రీనివాస్ నేలకొండపల్లి పశువైద్యశాలకు బదిలీ అయి వచ్చారు. రాజేశ్వరపురం పశువైద్యశాలలో పని చేస్తున్న డాక్టర్ టి.సంజయ్‌రెడ్డి కొణిజర్ల పశువైద్యశాలకు బదిలీ పై వెళ్ళారు. ఖమ్మం జేడి ఆఫీసులో పని చేస్తున్న డాక్టర్ భువనేష్ రాజేశ్వరపురం లోని పశువైద్యశాలకు బదిలీ పై వచ్చారు. చెరువుమాధారం పశువైద్యశాలలో పని చేస్తున్న డాక్టర్ బి.రాజు ఖమ్మం జేడి ఆఫీసుకు బదిలీ పై వెళ్ళారు. అలాగే, చెరువుమాధారం పశువైద్యశాలలో జేవివోగా పని చేస్తున్న స్వరూప కూసుమంచి మండలం లోని జక్కేపల్లి వెటర్నరీ సబ్‌సెంటర్‌కు బదిలీ పై వెళ్ళారు. చెరువుమాధారం పశువైద్యశాలకు జేవివోగా రామారావు బదిలీ పై వచ్చారు. నేలకొండపల్లి పశువైద్యశాలలో పని చేస్తున్న వెటర్నరీ అసిస్టెంట్ త్రివేణి బోనకల్ లోనిపశువైద్యశాలకు బదిలీ పై వెళ్ళారు. ఖమ్మం నగరంలోని లోని జిల్లా పశువైద్యశాలలో వెటర్నరీ అసిస్టెంట్‌గా పని చేస్తున్న రోహిత్ నేలకొండపల్లి పశువైద్యశాలకు బదిలీ పై వచ్చారు. రాజేశ్వరపురం పశువైద్యశాలలో ఆఫీస్ సబార్డినేట్‌గా పని చేస్తున్న వి.రామారావు ఖమ్మం రూరల్ పశువైద్యశాలకు బదిలీ పై వెళ్ళారు. కూసుమంచి పశువైద్యశాలలో ఆఫీస్ సబార్డినేట్‌గా పని చేస్తున్న రవి రాజేశ్వరపురం పశువైద్యశాలకు బదిలీ పై వచ్చారు.

### ఏపి సిఎం చంద్రబాబును కలిసిన సుధాకర్

*కొణిజర్ల,జులై21,ప్రభాతవార్త:*



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్ర బాబు నాయుడుని కొణిజర్ల మండల తెలుగుదేశం అధ్యక్షులు తాతా సుధాకర్ రావు కలిశారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ పలు అంశాలపై చర్చించి తెలంగాణలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు చేస్తున్న కృషికి సిఎం చంద్రబాబునాయుడు సంతోషం వ్యక్తం చేసి ధైర్యంగా ఉండాలని, ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగించాలని సూచించారని తెలిపారు.




# భద్రాచలంలో వైభవంగా గురు పౌర్ణమి వేడుకలు

**-ఐదు వసంతాలు పూర్తి చేసుకున్న బాబా వారి స్వర్ణ కిరీటం**

భద్రాచలం ప్రభాతవార్త:

భద్రాచలం పట్టణంలోని కాలేజ్ సెంటర్‌లో ఉన్నటువంటి శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో గురు పౌర్ణమి వేడుకలు వైభవంగా భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. ఉదయం 5:30 నిమిషాలకే మేలుకొలుపు సేవ అనంతరం బాబా వారికి పాలాభిషేకం నిర్వహించి పుష్పాలతో అలంకరించి భక్తులందరికీ దర్శన అవకాశాన్ని కల్పించారు. అనంతరం బాబా దర్శనానికి వచ్చిన భక్తులందరికీ సహస్రనామం గోత్రనామ పూజ నిర్మించిన ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను అందించారు. గురు పౌర్ణమి సందర్భంగా బాబా ఆలయం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం పల్లకి సేవను వైభవంగా నిర్వహించారు.



**-5 వసంతాలు పూర్తి చేసుకున్న స్వర్ణ కిరీటం**

2018లో అప్పటి బాబా ఆలయ అధ్యక్షులు మాగంటి సూర్యం ఆధ్వర్యంలో భక్తుల భాగస్వామ్యంతో సాయిబాబా వారికి స్వర్ణ కిరీటాని చేయించాలని నిర్ణయం తీసుకొని బాబా వారి భక్తులు అందరి సహాయ సహకారాలతో బాబా వారికి స్వర్ణ కిరీటాన్ని తయారు చేపించగా ఆలయ అధ్యక్షుడు మాగంటి సూర్యం అభ్యర్ధన మేరకు రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భద్రాచలం బాబాలయానికి విచ్చేసి స్వయంగా తన చేతులతో బాబా వారికి కిరీటాన్ని అలంకరింపజేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే ప్రత్యేక ఆధ్యాత్మికత ప్రాధాన్యతను సంతరించుకున్న కిరీట ధారణ మహోత్సవ కార్యక్రమానికి భద్రాచలం పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరై కిరీట దారణ మహోత్సవ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. స్వర్ణ కిరీటంతో పాటు బాబావారికి స్వర్ణ హారాన్ని కూడా భక్తుల భాగస్వామ్యంతోనే తయారు చేయించగా ఆదివారం గురు పౌర్ణమి పర్వదినాన బాబా వారి దర్శనానికి వచ్చిన భక్తులు ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచినటువంటి స్వర్ణ కిరీటాన్ని స్వర్ణమాలను వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు తుమ్మలపల్లి సతీష్ బాబు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గిరిజన పవర్‌లిఫ్టింగ్ క్రీడాకారుడికి ఆర్థిక సహాయం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :




ములుగు జిల్లా వాజేడు మండలం ఇప్పగూడెంకు చెందిన మోడెం వంశీ అంతర్జాతీయ స్థాయి పోటీల కు బారతదేశం తరుపున ప్రాతినిధ్యం వహించే స్థాయికి ఎదగాడు. జూనియర్ పవర్ లిఫ్టింగ్ విభాగంలో పోటీ పడుటకు ఆర్థిక సహాయం, ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్న







క్రమంలో భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు రూ.15వేలు, డా.సోమయ్య రూ.25వేలు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ డా.కృష్ణప్రసాద్ దంపతులు రూ.10వేలు, డాక్టర్ నరసింహారెడ్డి రూ.5వేలు, డా.రవికుమార్ రూ.5వేలు మొత్తంగా రూ.60వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సహాయం అందించిన దాతలకు క్రీడాకారుడు వంశీ, భద్రాద్రికొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కోయభాషను అంతరించిపోకుండా కాపాడుకుందాం

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

భద్రాచలం, ప్రభాతవార్త :

ప్రపంచీకరణలో భాగంగా మొదలైన భాష సంస్కృతిక విధ్వంసం వలన ఆదివాసీలపై తీవ్ర ప్రభావం చూపి దీనితో పలు భాసలు అంతరించిపోతున్నాయని వీటిలో కోయ భాష ఒకటని భాష అంతరించిపోకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ఆదివాసీ గిరిజనులపై ఉందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ అన్నారు. ఆదివారం ఐటిడిఏ ప్రాంగణంలోని ఆదివాసీ గిరిన భవనంలో నిర్వహించిన కోయ భాషా దినోత్సవం కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లిపిలేని కోయ భాషకు వివిధ రాష్ట్రాల అధికార బాషలను కలిపి నిఘంటువు తయారు చేసే ప్రక్రియ ప్రారంభమైందని, భాష అంటే కేవలం భాష ప్రకటన మాధ్యమే కాదని, కోయ భాష సంస్కృతి ఆత్మగౌరవ ప్రతిక, అంతరంగాన్ని ఆవిష్కరించే ఒక సాధనా అని, మనోభావాలు హక్కులు రక్షించే వారసత్వ సంపద అని, అది నిత్యం పారే జీవనది లాంటిదని ప్రకృతితో మమేకమై జీవించే ఆదివాసీ సంస్కృతి సఆంప్రదాయాలు, మరింత అపురూపమైనదని, దీనిని పదిల పరిచిన భావితరాలకు అందించాల్సిన బాధ్యత మన్నందరిపై ఉనందని ఆయన అన్నారు. లిపిలేని కోయ భాసను బతికించుకోవడానికి ప్రయత్నం జరుగుతున్నదని, కోయ భాషను మాట్లాడే రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడస్సా, ఛత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, కర్ణాటక రాష్ట్రంలో కాగా మాండలికల్లో కొద్దిపాటి తేడా ఉంటుందని ఆయన అన్నారు. అనంతరం కోయకల్చర్‌కు సంబంధించిన నాట్యాలను తిలకించారు. ఆదివాసీ కోయ తెగ పెద్దలకు సత్కరించారు. అనంతరం ప్రాజెక్టు అధికారికు కోయ భాషా దినోత్సవం సందర్భంగా చిరుసత్కారం గావించారు. ఈ కార్యక్రమంలో ఏపీ జనరల్ డేవిడ్‌రాజ్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏసీఎంవో రమణయ్య, తెల్లం జోగయ్య, కోడెం భూదేవి, సీహెచ్ శ్రీరామ్‌మూర్తి, బాలరాజు, శ్రీనివాస్, ఆశ్రమ పాఠశాల నర్సింగ్ కాలేజ్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోటరీ ఇన్ భద్ర నూతన కార్యవర్గం ఎన్నిక

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

ఐటీసీ అనుబంధ సంస్థ అయిన రోటరీక్లబ్ ఆఫ్ ఇన్ భద్ర, సారపాక నందు 28వ ఇన్స్టాలేషన్ కార్యక్రమం కళాభారతీ ఆడిటోరియంలో శనివారం సాయంత్రం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి యూనిట్ హెడ్ ప్రణవ్ శర్మ అధ్యక్షత వహించారు. ఇన్స్టాలేషన్ అధికారి డిస్ట్రిక్ట్ 3150 ప్రస్తుత గవర్నర్ శరత్ చౌదరి విచ్చేసారు. గవర్నర్ ఈ సంవత్సర కార్యవర్గ ప్రెసిడెంట్ డి.వి.ఎం.నాయుడు, సెక్రటరీ వి.సాయిరామ్, ఇతర కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. గత సంవత్సరం ఈ క్లబ్ చేసిన సేవలను కేవీఎస్ గోవిందరావు పవర్ పాయింట్స్ ప్రెజంటేషన్ ద్వారా గవర్నర్‌కి చూపించారు. గవర్నర్ గత సంవత్సరం క్లబ్ చేసిన సేవలను కొనియాడారు. ప్రస్తుత సంవత్సర కార్యవర్గానికి మరిన్ని మంచి కార్యక్రమాలను చేయాలని దిశా నిర్దేశం చేసారు. తన సహాయ క్లబ్‌కు ఎల్లప్పుడు ఉంటుందని మాట ఇచ్చారు. ఈ సందర్భంగా ఎప్పటిలాగే ఈ సంవత్సరం కూడా పదవ తరగతిలో మంచి ప్రతిభ కనబర్చిన సారపాక పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థినులు స్కాలర్షిపులు అందజేశారు. మొత్తం 27 మంది విద్యార్థినులు స్కాలర్షిప్‌లు అందుకున్నారు. ఇదే వేదిక మీద రోటరాక్ట్ నూతన కార్యవర్గ ప్రెసిడెంట్ అరవింద్ సెక్రటరీ చైతన్య, ఇతర కార్యవర్గ సభ్యులచె డిస్ట్రిక్ట్ రోటరాక్ట్ రిప్రజంటటీవ్ అశోక్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి రోటరీక్లబ్ డిస్ట్రిక్ట్ 3150 పూర్వ గవర్నర్లు, బీ.శంకర్ రెడ్డి, మల్లాది వాసుదేవ్, డిప్యుటీ గవర్నర్ డి.సాంబ శివరావు, అసిస్టెంట్ గవర్నర్ పి.భూషన్‌రావు, రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా పూర్వ ప్రెసిడెంట్ టీఎస్ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.




# వీడని వాన

**-ప్రజాజీవనం హస్తవ్యస్తం**

**-భారీ వర్షాలకు దుమ్ముగూడెంలో పొంగుతున్న వాగులు వంకలు**

**-పర్ణశాలలో ఇంకా నీటిలోనే మునిగి ఉన్న నారచీరల ప్రదేశం**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రజా జీవనం హస్తవ్యస్తంగా తయారైంది. గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేని వర్షాలకు మండలంలో అనేక వాగులు, చెరువులు పొంగి ప్రవహిస్తున్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల కూలీ, నాలీ చేసుకునే ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రజాజీవనం హస్తవ్యస్తంగా తయారైంది. మండల పరిధిలోని బైరాగులపాడు, సున్నంబట్టి గ్రామాల వద్ద వాగు పొందడంతో ఆ గ్రామాల మధ్య రహదారిపైకి భారీగా వాగు నీరు చేసింఇ. దీంతో రాకపోకలు నిలిచిపోయాయ. అలాగే మండలంలోనిచిన్న గుబ్బలంగీ, పెద్దగుబ్బలమంగీ వాగులు ఉధృతంగానే ప్రవహిస్తున్నాయి. చాటివారిగూడెం గ్రామం వద్ద ఉన్న గుబ్బలమంగీ ప్రాజెక్టులోకి భారీ స్థాయిలో వరద నీరు చేరడంతో పూర్తి స్థాయిలో ప్రాజెక్టు నిండి అలుగుసోసుకుంటుంది. మండలంలోని దుమ్ముగూడెం, పర్ణశాల వద్ద ఎగువన వర్షాలకు గోదావరిలోకి వరద నీరు చేరడంతో అంతకంతకు గోదావరి నీటి మట్టం పెరుగుతుంది. గోదావరి పరివాహన ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచనలు చేశారు. ఇరిగేషన్ అఇకారులు, దుమ్ముగూడెం వద్ద గోదావరి హెడ్‌లాక్స్, గుబ్బలమంగీ ప్రాజెక్టు వద్ద వరధ ఉధృతిని సమీక్షిస్తున్నారు. ఇంకా ఒకటి, రెండు రోజుల పాటు వర్షాలు పడతాయనే వాతావరణ శాఖ హెచ్చరికతో ప్రజలు వర్షాలు, వరదల వద్ద అప్రమత్తంగా ఉండాలని దుమ్ముగూడెం మండల అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇదిలా ఉండగా గత నాలుగు రోజులుగా సమీప ఛత్తీస్‌ఘడ్, దుమ్ముగూడెం మండలంలో కురుస్తున్న వర్షాలకు సీతవాగు పొంగి ప్రవహిస్తుండడంతో ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల సమీపంలో ఉన్న సీతమ్మవారి నారచీరల ప్రదేశం మొత్తం వరద నీటిలో మునిగింది. గత నాలుగు రోజులుగా నారచీరల ప్రదేశం నీటిలో మునిగి ఉండడంతో భక్తులను అటువైపు వెళ్లకుండా దేవాలయ అధికారులు చర్యలు చేపట్టారు.





# ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలి

## - సమాజాభివృద్ధిలో ఆర్యవైశ్యుల పాత్ర కీలకం- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**లక్ష్మీదేవిపల్లి, జూలై 21 - ప్రభాతవార్త:** ఆర్యవైశ్యులు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎదగాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని దారా ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజాభివృద్ధిలో వివిధ రంగాల్లో స్థిరపడిన ఆర్యవైశ్యులు తమ వ్యాపారాలకే పరిమితం కాకుండా పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆర్యవైశ్య పేదలతో పాటు ఇతర వర్గాల పేదలకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తూ తోడ్పాటును అందించడం అభినందనీయమన్నారు., సమాజాభివృద్ధిలో ఆర్యవైశ్యుల పాత్ర ప్రముఖమైందన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించని పరిస్థితిలో సంఘం ద్వారా తాగునీరు, పేద విద్యార్థులకు ఆర్థిక సాయం, పేద కుటుంబాల వివాహాల కోసం ఆర్థిక చేయూతను అందిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, జెడ్పీ ఛైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, ఆర్యవైశ్య కార్పోరేషన్ రాష్ట్ర ఛైర్మన్ కాల్వ సుజాత, రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షుడు దారా రమేష్, నాయకులు దోసపాటి వెంకటేశ్వరరావు, శారద, విజయ్ భాస్కర్, రామలింగం, చంద్రగిరి శ్రీనివాసరావు, లగడపాటి రమేష్‌చంద్, నేరెళ్ల రమేష్‌లు పాల్గొన్నారు.

### గురుపౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు



**లక్ష్మీదేవిపల్లి, జూలై 21 - ప్రభాతవార్త:** గురుపౌర్ణమిని పురస్కరించుకొని శ్రీనగర్‌కాలనీ సీనియర్ ఎంపీటీసీ కొల్లు పద్మ దంపతులు పూజల్లో పాల్గొన్నారు. మొర్రేడు బ్రిడ్జి వద్ద ఉన్న షిరిడీ సాయిబాబా మందిరంలో ప్రత్యేక అభిషేకాలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తగిన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో కొల్లు కొండల్‌రావు, కమిటీ సభ్యులు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

### ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



**చంద్రుగొండ, జూలై 21 - ప్రభాతవార్త:** మండలంలోని సాయిబాబా దేవాలయంలో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం నుంచే స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకలు చేశారు. అనంతరం స్వామివారికి హారతిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం స్వామివారిని గ్రామంలో ఊరేగించారు. భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ పురోహితులు విప్పర్ల వెంకట రామకృష్ణమూర్తి ఆధ్వర్యంలో పూజలు, అభిషేకాలు ఘనంగా చేశారు.

### అతి భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: కొత్వాల



**పాల్వంచ టౌన్, జూలై 21 - ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అతి భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీసీఎంఎస్ ఛైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మరో మూడు, నాలుగు రోజులు భారీ వర్షాలు కురవనున్నట్లు వాతావరణ శాఖ హెచ్చరికలు చేసిన నేపథ్యంలో బలహీనంగా ఉన్న చెరువులు, వాగులు, వంతెనలు, కుంటలు తెగే ప్రమాదం ఉందని, ఈ ప్రాంతాలకు వెళ్లే పరిస్థితుల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలను నిత్యం అప్రమత్తం చేయాలని అన్నారు. వర్షాలతో రహదారుల గుంటల్లో నీరు నిండి వాహనదారులకు కనిపించకపోవడంతో ప్రమాదాలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. వర్షాలతో సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదం ఉన్నందున అధికారులు పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని, వైద్య అధికారులు చికిత్సకు అవసరమయ్యే మందులు అందుబాటులో ఉంచాలని కొత్వాల కోరారు.

### పెద్దమ్మతల్లికి బోనాలు సమర్పించిన భక్తులు



**చంద్రుగొండ, జూలై 21 - ప్రభాతవార్త:** చంద్రుగొండ మండలం మంగయ్యబంజర్ గ్రామంలోని పెద్దమ్మతల్లికి ఆదివారం మంగయ్యబంజర్ గ్రామస్తులు బోనాలు సమర్పించారు. మంగయ్యబంజర్, గాంధీనగర్ గ్రామాలకు చెందిన భక్తులు మేళతాళాలతో బోనాలు ఎత్తుకొని పెద్దమ్మతల్లికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### సీతారామా ప్రాజెక్టు నీటిని భద్రాద్రి జిల్లాకు మళ్లించాలి



**చంద్రుగొండ, జూలై 21 - ప్రభాతవార్త:** సీతారామా ప్రాజెక్టు నీళ్ల భద్రాద్రి జిల్లాకు చెందినవి అవి పక్క జిల్లాలకు మళ్లించడం సరికాదని, నీళ్ల మాకే కావాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు డిమాండ్ చరేశారు. అశ్వాపురం మండలం కుమ్మరిగూడెం వద్ద మొదలైన సీతారామా ప్రాజెక్టు నీళ్ల మన జిల్లాకు ఏ ఒక్క మండలానికి కూడా ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారని, జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రుల పనితీరు ఏంటో అర్థమవుతోందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, కార్యదర్శి వర్గ సభ్యుడు ఎస్‌కే ఉమర్‌లు మాట్లాడుతూ... జిల్లాకమిటీలు ఇచ్చినర పిలుపలో భాగంగా చంద్రుగొండ మండల కేంద్రంలో వరికుటి వెంకట్రావ్ అధ్యక్షతన నిరసన కార్యక్రమం జరిగిందని, ఆంధ్రా పాలకుల మొత్తం గోదావరి నీళ్ల తరలిస్తుంటే నీళ్ల నిధులు నియామకాల పేరుతో జరిగిన తెలంగాణ ఉద్యమంతో సాధించుకున్న ఈ తెలంగాణ ప్రభుత్వం కూడా సీతారామా ప్రాజెక్టు నీళ్ల విషయంలో అన్యాయం చేస్తుందని ఆరోపించారు. ఒక్క ఎకరాకు కూడా నీళ్ల ఇవ్వడం లేదని, మొత్తం ఖమ్మం జిల్లాకు, ఇతర జిల్లాలకు ఇవ్వడం సరైంది కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, రాజేష్, మోహన్, సత్యనారాయణ, కిషన్, మంగ్యా, బాలు పాల్గొన్నారు.

### తొమ్మిది మంది పేకాట రాయుళ్ళు అరెస్టు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల గ్రామశివారులో పేకాట స్థావరంపై దుమ్ముగూడెం పోలీసులు ఆదివారం దాడి చేసి 9 మంది జూదరులను అదుపులోకి తీసుకున్నారు. పర్ణశాల గ్రామశివారులో పేకాట ఆడుతున్నారనే సమాచారంతో సీఐ అశోక్‌బాబు ఆధ్వర్యంలో పోలీసులు శిభిరంపై దాడి చేసి జూదరులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.49,920ల నగదును స్వాధీన పరుచుకుని దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

### నేడు ప్రజావాణి

**కొత్తగూడెం కలెక్టరేట్, జూలై21 - ప్రభాతవార్త:** ప్రజల సమస్యలు, విజ్ఞప్తులను స్వీకరించడానికి ప్రజావాణిని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణిలో సమస్యలు, విజ్ఞప్తులను లిఖితపూర్వకంగా అందించాలన్నారు. అన్ని శాఖల అధికారులు సకాలంలో కార్యక్రమానికి హాజరుకావాలన్నారు.

### లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్ జితేశ్ వి పాటిల్

#### - భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

**కొత్తగూడెం కలెక్టరేట్, జూలై21 - ప్రభాతవార్త:** విస్తారంగా కురుస్తున్న వర్షాలకు భద్రాచలం వద్ద గోదావరి వరద ఉధృతి క్రమంగా పెరుగుతుండటంతో మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ తెలిపారు. ఆదివారం సాయంత్రం 6.51గంటలకు వరద నీటిమట్టం 43అడుగులకు చేరుకోవడంతో మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచన చేశారు. జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. క్షేత్రస్థాయి సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని, పరిస్థితులకు అనుగుణంగా సకాలంలో సహాయక చర్యలకు సిద్దంగా ఉండాలన్నారు.

### బాబా మందిరంలో గురుపౌర్ణమి వేడుకలు



**జూలూరుపాడు, జూలై 21 - ప్రభాతవార్త:** గురుపౌర్ణమి సందర్భంగా ఆదివారం స్థానిక షిరిడీ సాయిబాబా మందిరంలో వైభవంగా గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నంచే పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. మంగళ తోరణాల అలంకరణ అనంతరం బాబా వారికి పంచామృతాలతో అభిషేకం చేశారు. గోత్రనామార్చనల అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా గోల్‌నడ షాప్ యజమాని చల్లా జనార్థన్ దంపతులు దత్తాత్రేయ ఉత్సవ విగ్రహాన్ని ఆలయ కమిటీ ఛైర్మన్ లేళ్ల వెంకటరెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

### భక్తిశ్రద్ధలతో బోనమెత్తిన మహిళలు



**జూలూరుపాడు, జూలై 21 - ప్రభాతవార్త:** మండల కేంద్రమైన జూలూరుపాడులో ఆదివారం మహిళలు కోటమైసమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో బోనమెత్తారు. గత మూడు రోజులుగా వర్షాలు కురుస్తున్నప్పటికీ ఆదివారం కావడంతో మహిళా భక్తులు స్థానిక రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బోనాలు నెత్తిన పెట్టుకొని ఆటపాటలతో డప్పు వాయిద్యాలు నడుమ కోట మైసమ్మతల్లికి బోనాలు సమర్పించారు. కోరిన కోర్కెలు తీర్చడంతో భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాలు మంచిగా కురవాలని, పాడిపంటలు చల్లగా ఉండాలని, అమ్మవారిని వేడుకున్నారు. ఆడబిడ్డలు, బందువులతో కలిసి బోనాలు సమర్పించేందుకు వెళ్లడంతో పండుగ వాతావరణం నెలకొంది. ఆలయ కమిటీ వారితో అన్నప్రసాద వితరణ నిర్వహించారు.

# మంత్రి పొంగులేటిని సత్కరించిన కొత్వాల

పాల్వంచ, జూలై 21 - (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఉమ్మడి ఖమ్మం జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఆదివారం హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో రైతు రుణమాఫీ అమలు చేస్తున్నందుకు కృతజ్ఞతగా మంత్రిని కలిసి శాలువా కప్పి సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావ్, జారె ఆదినారాయణలను కలిసి జిల్లా సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, తోట దేవీప్రసన్న, నాగేంద్ర త్రివేది, చీకటి కార్తీక్, చింతలపూడి శేఖర్‌తో పాటు పాల్వంచ కాంగ్రెస్



నాయకులు జాలె జానకీరెడ్డి, బరపటి వాసుదేవరావు, యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, తుమ్మల శివారెడ్డి, వై. వెంకటేశ్వర్లు, బాలినేని నాగేశ్వరరావు, చింతా నాగరాజు, సందుపట్ల శ్రీనివాసరెడ్డి, భావ్‌సింగ్, బాదర్ల జోషి, ధర్మసోత్ ఉపేందర్‌లు పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**


# ఓసీల్లోకి చేరిన వర్షపు నీరు

**సత్తుపల్లిలో నిలిచిన 1.50 లక్షల టన్నుల బొగ్గు**

**6.80 లక్షల క్యూ.బీ మీటర్ల ఓబికి అంతరాయం**

సత్తుపల్లి, జూలై 21, (ప్రభాతవార్త): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావం మూలంగా గత నాలుగు రోజుల నుండి ఎడతెరిరి లేకుండా కురుస్తున్న వర్షాలకు సత్తుపల్లిలోని జేవీఆర్, కిష్టారం ఓపెన్ కాస్టు గనుల్లోకి భారీగా నీరు చేరడంతో 1. 50 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి మరియు 6. 80 వేల క్యూబిక్ మీటర్ల ఓబికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. గడిచిన నాలుగు రోజుల నుండి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షం అధికారుల లెక్కల ప్రకారం 100 మి. మీటర్లవరకు వర్షం నమోదైనట్లు లెక్కలు చెబుతున్నాయి. వర్షం ప్రభావంగా జేవీఆర్ ఓసీలో ప్రతి రోజు మూడు షిఫ్టలలో 30 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి మరియు (ఓబి) 1.20 వేల క్యూబిక్ మీటర్ల మట్టిని వెలికితీయడం జరుగుతుంది. గత నాలుగు రోజుల నుండి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షానికి ఈ ఓసీలో 1 లక్షా 20 వేల





టన్నుల బొగ్గు ఉత్పత్తి, ఓబి 4 లక్షల 80 వేల క్యూబిక్ మీటర్ల మట్టికి అంతరాయం ఏర్పడింది. కిష్టారం ఓపెన్‌కాస్టులో రోజుకు 8 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి గాను 4 రోజులకు 32 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోగా ఈ ఓసీలో రోజుకు 50 వేల క్యూబిక్ మీటర్ల ఓబికి అంతరాయం కలగగా, నాలుగు రోజులకు గాను 2 లక్షల ఓబి వెలికితీయడానికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. వర్షపు నీరు పై ఓసీల్లో విపరీతంగా చేరడంతో బొగ్గుమరియు ఓబీలు వెలికి తీయడానికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఓసీల్లో చేరిన నీటిని పైప్‌ల ద్వారా ప్రాజెక్టు అధికారులు ప్రహ్లాద్, ఎంవి. నర్సింహారావులు బయటకు పంపే పనిలో నిమగ్నమయ్యారు. నీరుచేరడంతో వాహనాలు ఎక్కడివక్కడే నిలిచిపోయాయి.

## మువ్వా విజయబాబు ప్రమాణ స్వీకారం



పాల్వంచ, జూలై 21 - (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా నూతనంగా నియమితులైన మువ్వా విజయ్‌బాబును ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అభినందించారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఇరిగేషన్ కార్యాలయంలో చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసినఅనంతరం మువ్వాను కొత్వాలతో పాటు కొత్తగూడెం నియోజకవర్గానికి చెందిన పలువురు శాలువా , బొకేలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాలె జానకీరెడ్డి, జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, తుమ్మల శివారెడ్డి, వెంకటేశ్వర్లు, బాలినేని నాగేశ్వరరావు, చింతా నాగరాజు, సందుపట్ల శ్రీనివాసరెడ్డి, భావ్‌సింగ్, బాదర్ల జోషి, ధర్మసోత్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మువ్వాను సన్మానించిన ఎమ్మెల్యే డా. మట్టా

**సత్తుపల్లి, జూలై 21, (ప్రభాతవార్త):**



సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని లంకపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నేత, ఖమ్మం డీసీసిబి మాజీ చైర్మన్ మువ్వా విజయ్ బాబుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ పదవిని ఇవ్వడం జరిగింది. హైదరాబాద్ బంజారా హిల్స్ రోడ్డు నెంబర్ 13 లో ఆదివారం ఐడిసి చైర్మన్‌గా మువ్వా విజయ్‌బాబు పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాఘ మయి దయానంద్ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

**మువ్వాను సన్మానించిన టియుడబ్ల్యూజే ప్రెస్‌క్లబ్ :**

జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసి కృషిన డైనమిక్ యువనాయకుడు, ఖమ్మం డిసిసిబి మాజీ చైర్మన్ మువ్వావిజయ్ బాబు రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి చైర్మన్‌గా ఆదివారం పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా టియుడబ్ల్యూజే అనుబంధ సత్తుపల్లి ప్రెస్ క్లబ్ ఆయనను ఘనంగా సన్మానించారు. హైదరాబాదులోని బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 13లో రాష్ట్ర రెవెన్యూ, సమాచారశాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో మువ్వా విజయ్ బాబు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా టియుడబ్ల్యూజే ఉపాధ్యక్షులు ఖాదర్‌బాబా ఆధ్వర్యంలో టియుడబ్ల్యూజే, ఐజేయు అనుబంధ సత్తుపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వివి. రామారావు, క్లబ్ జాయింట్ సెక్రటరీ ఐ. శ్రీనివాసరావు, సంఘ ప్రముఖులు బటర శ్రీనివారావు, మున్నీర్; శ్రీకాంత్, ఎలక్ట్రానిక్స్ మీడియా డివిజన్ అధ్యక్షులు సతీష్ తదితరులు మువ్వా విజయ్‌బాబుకు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు.

## ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర పోరాట సమితి ప్రధాన కార్యదర్శిగా రమేష్‌నాయక్

**కొత్తగూడెం, జూలై 21 - (ప్రభాతవార్త):** నంగారభేరీ లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శిగా న్యాయవాది బానోత్ రమేష్ నాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ అధ్యక్షుడు బెల్లయ్య నాయక్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత 15 సంవత్సరాలుగా గిరిజన హకుక్కులపై సుధీర్ఘ పోరాటం చేస్తున్న తనను రాష్ట్ర కమిటీలో చోటు కల్పించిన ఎల్‌హెచ్‌పీఎస్ వ్యవస్థాపక రథసారధి బెల్లయ్య నాయక్‌కు, ముడావత్ రాంబాల్ నాయక్, కైలాస్ నాయక్, కోట్యా నాయక్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రజాక్షేత్రంలో గెలిచిన వ్యక్తులను విమర్శిస్తే సహించేది లేదు

- రూ.214 కోట్లతో కొత్తగూడెం మున్సిపాలిటీ అభివృద్ధి జరిగితే అది అభివృద్ధి కాదా.!
- కౌన్సిల్ మొత్తాన్ని నిందిస్తే తగిన గుణపాఠం చెప్తాం
- విలేఖరుల సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి

**కొత్తగూడెం, జూలై 21 - (ప్రభాతవార్త):** ప్రజాక్షేత్రంలో గెలవలేని వ్యక్తులు ప్రజాక్షేత్రంలో గెలిచినర వ్యక్తులను విమర్శిస్తే సహించేది లేదని, రూ. 214 కోట్లతో కొత్తగూడెం మున్సిపాలిటీలో అభివృద్ధి జరిగితే అది అభివృద్ధి కాదా, వారు కళ్ళుండి చూడలేని కబోదుల్లా ఉన్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. కొత్తగూడెం మున్సిపల్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కౌన్సిల్ మెంబర్లతో కలిసి మాట్లాడుతూ... మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత ఎమ్మెల్యేలు సహకారంతో అభివృద్ధి జరిగితే అది అభివృద్ధినద కాదా, 36 వార్డుల్లో స్వచ్ఛ వాహనాలు, ట్రాక్టర్లు, జేసీబీ, క్లీనింగ్ మిషన్ తదితర శానిటేషన్ వాహనాలతో స్వచ్ఛ మున్సిపాలిటీ తీర్చిదిద్దితేనే కొత్తగూడెం మున్సిపాలిటీకి స్వచ్ఛ తెలంగాణ అవార్డు వచ్చిందని, ఇది అభివృద్ధినద కాదా అని ఆమె విమర్శకులను ప్రశ్నించారు. గూడె, నీడలేని పేదలకు ఇంటి స్థలాలు, డబుల్‌బెడ్‌రూం ఇళ్ల మంజూరు చేయించామని, ఆరు నెలల్లోనే రూ.124 కోట్లతో మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం, రూ.400 కోట్ల పైచిలుకు ధనంతో బైపాస్‌రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడం అభివృద్ధి కాదా అని ప్రశ్నించారు. ఎవరు తప్పు చేస్తే వారినే విమర్శించాలని, కౌన్సిల్ మొత్తాన్ని విమర్శిస్తే సహించేది లేదని, తగిన గుణపాఠం చెప్తామన్నారు.

## ఎస్సీ,ఎస్టీ, వడ్డెర, జనరల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఏర్పాటు

**పాల్వంచ టౌన్, జూలై 21 - (ప్రభాతవార్త):** పాల్వంచలోని కేటీపీఎస్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ బాడీ నూతన కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా ధర్మసోత్ చందర్, సెక్రటరీగా వల్లమల్ల బాబురావు, ట్రెజరర్‌గా భట్టు కృష్ణ, వైస్ ప్రెసిడెంట్‌గా భట్టు వీరన్న, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొరదాల శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీగా భట్టు శంకర్, అజ్మీరా యోగి నాయక్‌లను నియమించారు. చీఫ్ అడ్వైజర్‌గా వరికుట్టి సుబ్బారావు, కడిమి కొండ పాల్గొన్నారు.

## గురుపౌర్ణమి పూజల్లో పాల్గొన్న జెడ్పీ చైర్మన్

**కొత్తగూడెం, జూలై 21 - (ప్రభాతవార్త):** గురుపౌర్ణమి సందర్భంగా స్థానిక లక్ష్మీదేవిపల్లిలోని సాయిబాబా గుడిని జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు సందర్శించారు. సాయిబాబాకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో జెడ్పీ చైర్మన్‌కు స్వాగతం పలికారు. ఆలయ కమిటీ చైర్మన్ నాళం పాండు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈరోజు వ్యాస మహాముని జన్మదినం సందర్భంగా గురు పౌర్ణమి జరుపుకుంటున్నామని, గురువులందరినీ పూజించుకునే రోజుగా కూడా జరుపుకుంటున్నామని అన్నారు. సమాజంలో ప్రతీ ఒక్కరూ వివిధ రంగాల్లో ఉన్నా వారివారి గురువులను గౌరవించుకోవడం అనాది నుంచి మన సంస్కృతిలో ఒక భాగంగా వస్తుందని అన్నారు. పరమశివ, శ్రీనివాసరెడ్డిలు పాల్గొన్నారు.

## పేదలకు అన్నదానం అభినందనీయం

- పండుగలు మత సామరస్యానికి ప్రతీక
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**కొత్తగూడెం, జూలై 21 - (ప్రభాతవార్త):**



పేదలకు అన్నదానం చేపట్టడం అభినందనీయమని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. గురుపౌర్ణమి సందర్భంగా మండలంలోని పాలకేంద్రం ఏరియాలోని సాయిబాబా ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆదివారం కూనంనేని ప్రారంభించి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. పండుగలు మతసామరస్యానికి ప్రతీక అని, కులాలు, మతాలు ఏకమై పేద ధనిక తారతమ్యం లేకుండా ఉత్సాహంగా పండుగలు జరుపుకోవడం పూర్వీకుల కాలం నుంచి ఆనవాయితీగా వస్తోందని అన్నారు. దీన్ని నేటి తరం కొనసాగించడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, చంద్రగిరి శ్రీనివాసరావు, నేరెళ్ల రమేష్, లగడపాటి రమేష్‌చంద్, నాలం పాండు, సాయి, చల్లా భాస్కర్‌లు పాల్గొన్నారు.

# మధిర మత్స్యసొసైటీలో విభేదాలు

### - మూడునెలలుగా నిలిచిన చేపలపట్టుబడి
### -అనుమతివ్వాలని చైర్మన్‌వర్గం-వద్దంటున్న మరోవర్గం

మధిర,జూలై21(ప్రభాతవార్త

మధిరపట్టణంలో అంబారుపేట చెరువు మత్స్యసొసైటీలో నెలకొన్న విభేదాలు మూడునెలలుగా చెరువులో ఉన్న చేపలను పట్టేందుకు వీలులేకుండా పోయింది. మత్స్య సొసైటీకి చైర్మన్‌గా ఉన్న సుబ్బారావు వ్యవహరిస్తున్న ద్వందవిధానాలతో తమకు నష్టం జరుగుతున్నదని పేర్కొంటూ కొంతమంది సభ్యులు అధికారులకు ఫిర్యాదుచేయడంతో వేసవిలో చేపల వేటను నిలుపుదల చేసారు. ప్రధానంగా ఛైర్మన్‌గా ఉన్న సుబ్బారావు ఇతర ప్రాంతాలలో చేపలను కిలోకు రూ.72లు ఇస్తుండగా, మధిర చెరువులో చేపలకు మాత్రం కేవలం రూ45 ఇస్తున్నాడని, సొసైటీలో ఉన్న 223మంది సభ్యుల సంఖ్యను 400లుగా చూపుతున్నాడని, సభ్యులకు అన్యాయం చేసుకుంటూ సొసైటీలో ఉన్న దళితసామాజికవర్గానికి చెందిన సభ్యుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని, దూషణలకు దిగుతున్నాడని ఫిర్యాదుచేయడం జరిగింది. ఈసమస్యను సామరస్యంగా పరిష్కరించుకుంటే చేపలను పట్టేందుకు అనుమతిస్తామని మత్స్యశాఖ అధికారులు వెల్లడించడం గమనార్హం. కాగా ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు చెరువులోకి కొత్తగా నీరు వచ్చిచేరుతుండడంతో చెరువు నిండుకుండగా మారిందని, చెరువులో ఉన్న చేపలు చెల్లాచెదురుగా పోతున్నాయని,అధికారులు ఇప్పటికైనా గుర్తించి చేపలను పట్టుకునేందుకు అనుమతించాలని కోరుతూ ఛైర్మన్ అనుచరవర్గంగా ఉన్న కొంతమంది అధికారులను వేడుకుంటూ చెరువువద్ద ప్లకార్డులను చేపట్టి పరిస్థితిని వివరించేలా చేసారు. దీంతో వైరి వర్గం తీవ్రంగా స్పందించి ఈవిన్నపాల వెనుక కుట్రదాగి ఉన్నదని, వివాదాలకు కారణమైన అంశాలపై చర్చించి, చేపలకు సరైన రేటును ఇస్తామంటేనే సొసైటీ సభ్యుల సమ్మతితో మాత్రమే వ్యవహారం పరిష్కారం అవుతుందని మరోవర్గం ప్రతిగా ప్రకటన చేయడం గమనార్హం. గడిచిన రెండుదశాబ్దాల కాలంగా మధిర ప్రాంతంలో ఉన్న చెరువులకు సంబంధించి సుబ్బారావు కీలకపాత్రదారిగా కొనసాగుతుండగా, ఇటీవలికాలంలో ఈయన వ్యవహారంపై వివాదం నెలకొనడం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రప్రభుత్వం ఉచితంగా చేపలపిల్లలను అందించడం ద్వారా సొసైటీలోని సభ్యులకు ఆర్థికచేయూతకు, మత్స్యపరిశ్రమను విస్తృతం చేసేందుకు చేస్తున్న తోడ్పాటు లక్ష్యాన్ని చేరడం లేదన్న ఆరోపణలకు మధిర చెరువు సంఘటన ఉదాహరణగా పలువురు రాజకీయనాయకులు పేర్కొనడం గమనార్హం.

## ముప్వా'ను అభినందించి జవ్వాజి

మధిర,జూలై21(ప్రభాతవార్త



ఆదివారం రాష్ట్ర నీటిపారుదలసంస్థ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన మువ్వా విజయ్‌బాబును కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు,మాజీ మండల అధ్యక్షుడు జవ్వాజి ఆనందరావు అభినందించారు. ఆయనతో పాటు తల్లాడ మాజీ ఎఎంసి ఛైర్మన్ దివ్వెలకృష్ణయ్య, యూత్‌కాంగ్రెస్ నాయకుడు దోర్నాల వెంకటరవి తదితరులు ఉన్నారు.

## రూ. 2 లక్షల చెక్కులు పంపిణీ చేసిన వైస్ ఎంపిపి

సత్తుపల్లి, జూలై 21, (ప్రభాతవార్త:



మండల పరిధిలోని గంగారం గ్రామానికి చెందిన ఐదుగురు వ్యక్తులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైనటువంటి రూ 2 లక్షల విలువైన చెక్కులను మండల పరిషత్ ఉపాధ్యక్షులు దాసరి వెంకట రామిరెడ్డి ( చిట్టి నాయన) చేతుల మీదుగా లబ్ధిదారులకు ఆదివారం అందజేయడం జరిగింది. వివిధ రకాల అనారోగ్య సమస్యలతో హస్పిటల్‌లో వైద్యం చేయించుకున్న సూర్యం కన్నారావు, నాగం మంగమ్మ, దుండగుల సురేష్, బండారు గోపయ్య, కె.వెంకటేశ్వర రెడ్డి అనే వ్యక్తులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. 2 లక్షల విలువైన చెక్కులను వైస్ ఎంపిపి వెంకటరామిరెడ్డి చేతులమీదుగా వారికి అందజేయడం జరిగింది .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ రాష్ట్రంలో ప్రజలు మెచ్చే పాలన కొనసాగిస్తున్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఈ సందర్భంగా వైస్ ఎంపిపి వెంకట రామిరెడ్డిని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కమిటీ సభ్యులుకోలగట్ల చెన్నకేశ్వరరావు,కావేటి అప్పారావు, జల్లిపల్లి వాసుదేవరావు, కోటమర్తి రమేష్, కొండపల్లి మహేష్, కె.నాగేశ్వరరావు, నడ్డి రాంబాబు, ఊకే చలమారావు తదితరులు పాల్గొన్నారు.

## గురుపౌర్ణమి ప్రత్యేక పూజలు



బోనకల్, జూలై 21, (ప్రభాతవార్త

మండలంలోని సాయినగర్‌లో ఆదివారం గురుపౌర్ణమి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి దేవాలయ పూజారి శ్రీహరి ఫణికుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేవాలయ కమిటీ ట్రస్ట్ ఛైర్మన్ సూర్యదేవర మోహన్‌రావు, కమిటీ సభ్యులు పోటు వెంకటేశ్వరరావు, నందమూరి సత్యనారాయణ, ఎలగందుల కృష్ణ, చావా వీరభద్రం, చల్లగుండ్ల శ్రీనివాసరావు, గణపారపు వెంకటేశ్వర్లు, తాళ్లూరి జనార్దన్‌రావు, గుండపనేని సుధాకర్ రావు, చల్లా శ్రీనివాసరావు శర్మ, కరివేద పిచ్చయ్య, రైతుసంఘం మండల కమిటీ సభ్యులు జానిబోయిన గురవయ్య, అనుమోల వెంకటేశ్వరరావు, కలవల లక్ష్మి నారాయణ, చన్నా సుధీర్ కుమార్, రంగా జనార్దన్‌రావు, మామిళ్ల కొండలరావు, భక్తబృందం, దేవాలయ కమిటీ సభ్యులు, పోలీసుశాఖ వారు పాల్గొన్నారు.

## పువ్వాడను కలిసిన సిపిఐ నాయకులు



బోనకల్, జూలై 21, (ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్యే, సిపిఐ జాతీయ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావును సిపిఐ మండల నాయకులు ఆదివారం సిపిఐ జిల్లా కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. పువ్వాడను కలిసిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనంద్‌రావు, సహాయ కార్యదర్శి ఆకెన పవన్, మండల నాయకులు వంగాల కృష్ణ, బోళ్ల ప్రసాదరావు, మరీదు నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## వైభవంగా గురు పౌర్ణమి పూజలు

మధిర, జూలై 21, (ప్రభాతవార్త :



గురు పౌర్ణమి సందర్భంగా ఆదివారం చింతకాని మండల పరిధిలోని పందిళ్ళపల్లి బస్టాండ్ సెంటర్ శివాలయం ప్రాంగణంలో ఉన్న సాయిబాబా ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. వేకువజామున భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించి సాయిబాబా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి రామకృష్ణశర్మ వేదమంత్రాల నడుమ ప్రత్యేక పూజాక్రతులు కొనసాగాయి. ఆలయ ప్రాంగణంలో గ్రామంలోని మహిళల సాయిబాబా వ్రత కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించారు. పందిళ్ళపల్లి గ్రామ ప్రజలు భక్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. సాయిబాబా నామస్మరణతతో ఆలయ ప్రాంగణం మారుమోగింది ఆలయ ప్రాంగణం లో అన్నదానం నిర్వహించారు. ఈ అన్నదానంలో వెయ్యికి పైగా భక్తులు హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం గ్రామంలో సాయిబాబా గీతాలాపనతో పల్లకి సేవ కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించారు. గ్రామంలోని స్వామివారి పల్లకి సేవ కార్యక్రమానికి అధిక సంఖ్యలో తరలి రావడంతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో బాబా భక్తులు కొండ్రెడ్డి రాములమ్మ, దేవరపల్లి రాధిక, ఇనుకుళ్ళ ఉషశ్రీ, పొనకాల పద్మ, కిలారు నిర్మల, తాళ్లూరి లావణ్య, దేవరపల్లి మాధవి, బత్తిని అరుణ, దేవరపల్లి తిరుపతమ్మ, దేవరపల్లి శాలిని, గుడిమల్ల లక్ష్మీ, కిలారు సుధ, సాయిబాబాభక్తులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## మునిసిపల్ పారిశుధ్య కార్మికులకు రెయిన్‌కోట్స్ పంపిణీ



మధిరరూరల్, జూలై 21, (ప్రభాతవార్త:

మధిరలో గత ఐదురోజులుగా కురుస్తున్న వర్షాలకు మధిర మునిసిపాలిటీ పారిశుధ్య కార్మికుల రక్షణ కోసం మునిసిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత జయాకర్ చేతులమీదుగా రెయిన్ కోట్లను ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పారిశుద్య కార్మికులు వర్షానికి ఇబ్బందులు పడకుండా ఉండాలనే ఉద్దేశ్యంతోను రెయిన్‌కోట్లను పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ అహ్మద్ షఫీ ఉల్లా, కౌన్సిలర్లు యన్నంశెట్టి అప్పారావు, గద్దల మాధురి, వంకాయలపాటి నాగేశ్వరరావు, మునుగోటి వెంకటేశ్వరరావు, ధీరావత్ మాధవి, హెల్త్ ఇన్‌ఛార్జ్ రేవతి, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



మధిరరూరల్, జూలై 21, (ప్రభాతవార్త:

మధిర పట్టణంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మధిరలోని దివ్య షిర్డీసాయిబాబా మందిరానికి వేకువజాము నుంచే భక్తులు భారీగా తరలివచ్చి బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయిబాబాకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త పబ్బతి వెంకటరవికుమార్ ఆధ్వర్యంలో మహాఅన్నదాన కార్యక్రమాన్ని



నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మ పబ్బతి వెంకట రవికుమార్‌ను కాంగ్రెస్ జిల్లా నాయకుడు మొండితోక సుధాకర్ ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. భవిష్యత్‌లో ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మధిర మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రంగా హనుమంతరావు, కర్నాటి రామారావు, కురువెళ్ల కృష్ణ, మధిర సేవాసమితి అధ్యక్షుడు పల్లపోతుల ప్రసాదరావు, జర్నలిస్టు మువ్వా రామకృష్ణ, దేశభక్త యువజన సంఘం అధ్యక్షుడు చెరుపల్లి శ్రీధర్, కాంగ్రెస్ నాయకులు యన్నం కోటేశ్వరరావు, మోదుగు బాబు పాల్గొన్నారు. అలాగే జిలుగుమాడు వద్ద ఉన్న సాయిబాబా ఆలయంలో కూడా బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# అంగరంగ వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు





**-భక్తులతో పోటెత్తిన సాయిమందిరాలు**

**- గురుపూర్ణిమ వేడుకల్లో అన్నప్రసాద వితరణ**

**-సామూహిక సాయి సత్యవ్రతాలు**

**ఖమ్మం కల్చరల్, జులై 21 ప్రభాతవార్త:** నగరంలోని సాయి మందిరాల్లో గురుపౌర్ణమి వేడుకలు ఆదివారం వైభవంగా నిర్వహించారు. సాయి మందిరాలు భక్తులతో కిక్కిరిసి పోయ్యాయి. గాంధీచౌక్‌లోని వరప్రదాత షిర్డి సాయి మందిరంలో స్వామి వారికి పంచామృతములు, పండ్ల రసాలు, నదిజలాలతో అభిషేకం నిర్వహించారు. ధ్యానరత్న, ధ్యాన గానతుంబుర పిప్పెళ్ళ ప్రసాదరావు భీమవరం వారిచే ఆధ్యాత్మిక సంకీర్తనలు భక్తులను ఆకట్టుకున్నాయి. స్వామి వారి లడ్డు, నోట్ల దండాలను వేలంపాట వేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. వి.డి.వోస్ కాలనీ షిరిడి సాయిబాబా మందిరంలో గురుపౌర్ణమి వేడుకలను కన్నులపండువగా నిర్వహించారు. స్వామి వారికి భక్తులు ప్రత్యేక అభిషేకాలు, పూజలు, హారతులు జరిపారు. శ్రీసాయి సత్యవ్రతాలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ జరిపారు. కవిరాజ్ నగర్‌లోని షిర్డి సాయిబాబా మందిరంలో గురుపూర్ణిమి మహోత్సవాన్ని ఘనంగా జరిపారు. మందిరంలో బాబాకు అభిషేకాలు, ప్రత్యేక హారతి, సామూహిక శ్రీసాయి సత్య వ్రతాలను భక్తి శ్రద్దలతో నిర్వహించారు.. సీతారామలక్ష్మణ్ అంజనేయ కోలాట బృందం చే కోలాట కార్యక్రమాన్ని . బాబా వారికి పల్లకి ఉత్సవాన్ని కన్నుల పండువగా జరిపారు. అదే విధంగా విజయనగర్ కాలనీ సాయిబాబా మందిరం లో భక్తి ప్రపత్తులతో గురుపూర్ణిమ వేడుకలను జరిపారు. పలకీ సేవ, సాయి వ్రతాలు భక్తి శ్రద్దలతో జరిపారు. ప్రత్యేక హారతి నిర్వహించిన అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు . మామిళ్ళగూడెం షిర్డి సాయిబాబా మందిరం లో అన్నదానం చేశారు. షిర్డి సాయి నగర్ లోని ద్వారకామాయి షిర్డి సాయి సేవాశ్రమములో శ్రీ సాయినాధునికి పంచామృత అభిషేకాలు, హనుమాన్ చాలీసా పారాయణం, సామూహిక సాయి సత్యవ్రతాలు, మధ్యాహ్నం అన్నప్రసాద వినియోగం చేశారు., సాయిప్రభాతనగర్, బైపాస్ సాయిమందిరం, గుంటు మల్లేశ్వరస్వామి ఆలయంలోని దక్షిణ మూర్తి స్వామి దేవాలయంలో, ప్రభాత్ టీకీస్ రోడ్ రామాలయంలోని సాయిబాబా మందిరంలో గురుపౌర్ణమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరప్రదాత సాయిబాబా మందిరం ఛైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు, కార్యదర్శి అర్వపల్లి నిరంజన్, గుంటుపల్లి విశ్వేశ్వరరావు, నోముల శ్రీనివాసు, ఎంపి, గుప్త, రంగా సీతయ్య, తీర్థాల శ్రీను, కిరణ్, మురళీ, నూనె శ్రీను, సుబ్బారావు బాబా, ఉపేందర్, విడివోస్ కాలనీ ఆలయ కమిటి అధ్యక్షులు ఐతం రవీంద్ర, సెక్రటరీ కెక్కరా రామ్మోహన్‌రావు, ఉపాధ్యక్షులు గుర్రం రామారావు, జాయింట్ సెక్రటరీ మిక్కిలినేని నరేంద్ర, బైరవరపు సీతారామయ్య, మానుకొండ రాధాకిషోర్, సి.ఐ.అంజలీ, కవిరాజ్ నగర్‌లోని షిర్డి సాయిబాబా మందిరం ఛైర్మన్ వెంపటి వెంకటేశ్వర్లు, కీసర పద్మజారెడ్డి, అనంత పద్మనాభం, సత్యనారాయణ, శేఖర్‌రెడ్డి, సంద్రపద్మ, పరుచూరి మాధవీ, విజయనగర్ కాలనీ సాయిబాబా మందిరం ఛైర్మన్ ఫణిభట్ల రాజలింగయ్య, బుద్దా రామక్రిష్ణ, పెంట్యాల వెంకటనర్సయ్య, 25 డివిజన్ కార్పోరేటర్ మచ్చానరేందర్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు..



## ఆస్పత్రి ఎదుట బంధువుల ఆందోళన

**ఖమ్మం, జులై 21, ప్రభాతవార్త:** ఖమ్మంలోని ఆదిత్య థియేటర్ సమీపంలోని ఆరోగ్య క్యాన్సర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందారు. మృతుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం కామేపల్లి మండలం బర్లగూడెంకు చెందిన శంకర్ నాయక్ అనే వ్యక్తికి కడుపులో నొప్పిరావడంతో బంధువులు ఆస్పత్రికి తరలించారు. నడుచుకుంటూ ఆసుపత్రికి వెళ్లిన వ్యక్తి మూడు గంటల వ్యవదిలోనే మృత్యుగా మిగిలాడని ఆరోపించారు. వైద్యుల నిర్లక్ష్యంగా ఒక నిండు ప్రాణం గాలిలో కలిసిపోయిందని ఆరోపిస్తూ ఆసుపత్రి ఎదుట పెద్ద ఎత్తున మృతుని బందువులు ఆందోళనకు దిగారు. పేషెంట్ కండిషన్ ఎలా ఉందో కూడా చెప్పడం లేదని, అత్యవసర చికిత్స విభాగంలోకి తీసుకువెళ్లి గంటల తరబడి ఉంచారని, మృతి చెందిన విషయాన్ని కూడా బయటకు చెప్పకుండా గుండాలు, రౌడీల చేత దౌర్జన్యంగా మృతిని బంధువులను బయటకు గెంటివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యుల నిర్లక్ష్యంగానే శంకర్ నాయక్ మృతి చెందాడని ఆరోపిస్తూ ఆసుపత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. వైద్యుల నిర్లక్ష్యంగానే ఒక నిండుప్రాణం పోయిందని తమకు న్యాయం చేయాలని మృతుని బంధువులు వేడుకుంటున్నారు.

## వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**- డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్ నాయక్**

**కొత్తగూడెం, జులై 21 - ప్రభాతవార్త:**



ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు వ్యాధులబారిన పడే ప్రమాదం ఉందని, వైద్య సిబ్బంది, వైద్యులు అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్‌నాయక్ సూచించారు. డీఐవో డాక్టర్ బాలాజీ నాయక్‌తో కలిసి డీఎంహెచ్‌వో ఆదివారం పర్ణశాల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంతో పాటు పర్ణశాల గ్రామాన్నిసందర్శించారు. మండలంలో వరద సన్నద్ధతపై ఆరా తీశారు. ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. పీహెచ్‌సీ, భద్రాచలం ఏరియాఆస్పత్రి ద్వారా ఈడీడీ గర్భిణీలకు సమీపంలోని షిఫ్‌కు సూచింపబడిందని, అన్ని అత్యవసర, అవసరమైన ఔషదాలను నిర్వహించాలని చెప్పారు. పునరావాస కేంద్రాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని అన్నారు. ఆయన వెంట ఎంసీహెచ్ ఎంవో డాక్టర్ నాగరాజు, దుమ్ముగూడెం వైద్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# అవయవదానం

**రుద్రంపూర్, జూలై 21 - ప్రభాతవార్త:**



గౌతంపూర్‌కు చెందిన పెద్ది వెంకటి భార్య కొమరమ్మ (76) బ్రెయిన్ డెడ్ కావడంతో ఆమె అవయవాలను కుటుంబ సభ్యులు దానం చేశారు. ఆమెకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఈ నెల 16వ తేదీన గణేష్‌టెంపుల్ ఏరియా వద్ద హాస్పిటల్‌కు వెళ్తుండగా ఆటో ఢీకొట్టింది. తలకు బలమైన గాయాలు కావడంతో ఆమె భర్త వెంకటి సింగరేణి మాజీ ఉద్యోగి అయినందున అదే రోజు సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో చేర్పించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కామినేని ఆస్పత్రికి తరలించారు. అక్కడ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆమె బ్రెయిడ్ డెడ్ అయిందని వైద్యులు నిర్ధారించారు. అవయవదానంతో మరికొందరికి పునర్జన్మను ప్రసాదించవచ్చని వైద్యులు కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇవ్వడంతో కొమరమ్మ మూత్రపిండాలు, కాలేయం దానం చేశారు. శనివారం గౌతంపూర్‌లోని వారి పొలంలో అంత్యక్రియలు కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న ఐఎన్‌టీయూసీ నేత ఎండీ రజాక్, సుబ్బారావు, కృష్ణారావు, నాగభూషనం, షబ్బీర్, కుమార్, పార్టీ సుధాకర్, హనోక్‌రాజులు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.

# ఒకటే వాన

**- మండలంలో పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు**

**- మత్తడిదూకిన చెరువులు**

**- మణుగూరులో కూలిన ఇండ్లు**





**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 21** మణుగూరు మండలంలో ఒకటేవాన, ఆదివారం అంతా వర్షం కురుస్తూనే ఉంది. దీంతో మండలంలో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. అన్ని చెరువులు నిండి మత్తడిపోస్తున్నాయి. మండలంలోని గొర్రెపెట్టెవాగు, కోడిపుం జులవాగు, మణుగూరు పట్టణంలోని కట్టువాగు, మొట్లవాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. మణుగూరు మున్సిపాలిటీలోని విఠల్‌రావునగర్‌లో భారీవర్షానికి గోగుల జయలక్ష్మి ఇల్లు కూలిపోవడంతో వారి కుటుంబసభ్యులు నిరాశ్రయులుగా మారారు. కాకతీయుల కాలంనాటి పేరంటాల చెరువు నిండి అలుగు పడడంతో పగిదేరు- సాంబాయి గూడెం గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. మణుగూరు రథంగుట్ట వద్ద వెన్నెల జలపాతం పాలనురుగుతో జాలువారుతుంటే పర్యాటకులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. మండలం లోని లోతట్టు ప్రాంతాల్లో మణుగూరు తహశీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీవో వెంకటేశ్వర్లు పర్యటించి ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గోదావరి వరద ఉధృతి పెరగడంతో ముంపు ప్రాంతాల ప్రజలను జాగ్రత్తంగా ఉండాలని, అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలిరావాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు.

**మణుగూరు ఏరియాలో..**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షానికి బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. పీకేఓసీ-2, ఓసీ-4, మణుగూరు ఓసీ గనుల్లో బొగ్గు ఉత్పత్తితో పాటు మట్టి వెలికితీత పనులు నిలిచిపోయాయి. ఆయా గనుల్లో చేరిన వర్షపునీటిని పంపుల ద్వారా బయటికి పంపుతున్నారు. నిల్వఉన్న బొగ్గును ట్రాన్స్‌పోర్ట్ చేస్తున్నట్లు ఏరియా అధికారులు తెలిపారు.

## ఖరీదైన కోల్ రోడ్డుపాలు

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 21 :**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఖరీదైన కోల్ రోడ్డుపాలవుతుంది. కొత్తగా ఏర్పాటైన పీకేఓసీ-2 సైట్ ఆఫీస్ దగ్గర లక్కీ మినరల్‌క్రషర్ ద్వారా లారీలకు అధికలోడు వేసి టార్పలీన్లు కట్టకపోవడంతో కోల్ అంతా రోడ్డుపై పడుతుంది. ఈ మార్గం గుండా విధులకు వెళ్లివచ్చే కార్మికులకు ప్రాణసంకటంగా మారింది. పెద్దపెద్ద బొగ్గు పెళ్లలు లారీ నుంచి రోడ్డుపైన పడుతున్నాయి. ఇప్పటికైనా ఏరియా అధికారులు లారీలో ఉన్న బొగ్గు కింద పడకుండా చర్యలు తీసుకోవాలని ఏరియా కార్మికసంఘాల నాయకులు, కార్మికులు కోరుతున్నారు.

# వీరభద్రచారికి గౌరవ డాక్టరేట్ అవార్డు ప్రదానం

**టిబెటన్ డిప్యూటీ స్పీకర్ చేతుల మీదుగా అవార్డు స్వీకరణ**

**న్యూఢిల్లీలో అట్టహాసంగా అవార్డు స్వీకరణోత్సవం**



**ఖమ్మం, జులై 21, ప్రభాతవార్త:**
ఆయుర్వేదంలో విశిష్ట సేవలు అందించినందుకుగాను ఖమ్మంజిల్లాకు చెందిన రామడుగు వీరభద్రచారికి ఐకానిక్ పీస్ అవార్డు కౌన్సిల్ న్యూఢిల్లీ వారిచే అత్యంత ప్రాచుర్యం పొందిన ఐకానిక్ పీస్ గౌరవ డాక్టరేట్ అవార్డును టిబెటన్ పార్లమెంట్ డిప్యూటీ స్పీకర్ ఆచార్య యేషి పుంట్సోక్ చేతుల మీదుగా వీరభద్రచారి అందుకున్నారు. శనివారం రాత్రి న్యూఢిల్లీలోని రఫీమార్గ్ కాన్సిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియా రఫీ మార్గ్‌లో జరిగిన వేడుకల్లో ఈ అవార్డును ప్రధానం చేశారు. ఖమ్మంలోని వీడియోస్‌కాలనీకి చెందిన రామడుగు వీరభద్రచారి ఆయుర్వేద వైద్యునిగా నిరుపేద మధ్యతరగతి వర్గాలకు దాదాపు 430మందికి సురక్షిత కాన్పుల వైద్యసేవలు అందించినందుకు గాను ఆయనకు ఈ అవార్డు దక్కింది. ఐకానిక్ పీస్ అవార్డు కౌన్సిల్ వారిచే వీరభద్రచారి 1984లో గ్రామ అధికారి పట్వారి జాను,2000 సంవత్సరంలో రెవిన్యూ గ్రామ పరిపాలన అధికారిగాను, గ్రామ అభివృద్ధి అధికారిగాను, 2017లో రిజర్వ్ పంచాయితి అధికారిగాను వివిధ హోదాలలో ఆయన విధులు నిర్వహించారు. 2015లో ఆయన పదవి విరమణ పొందారు. ఆలోపతి వైద్యం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో పేదలకు వంశపారపర్యంగా వైద్ సేవలను కొనసాగిస్తూ ఉండేవారు. ఆయన చేసిన సేవలకు గాను గతంలో సంగం ఆకాడమీ నేషనల్ యూనివర్శిటి అవార్డు, ది టార్గెట్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారిచే రవీంద్రనాద్ ఠాగూర్, ప్రైడ్ అవార్డు 2024 విశ్వకర్మ నాలెడ్జి సెంటర్ వారిచే విశ్వకర్మ లెజెండరీ అవార్డు, హాస్యం ఆర్టిస్ట్ యూనియన్‌వారికి గౌరవ డాక్టరేట్ అవార్డులను పొందారు. రామభద్ర ఆయుర్వేద మూలిక యోగ పీఠం ఖమ్మం వారిచే ప్రతి ఆయుర్వేద ఇమ్యూనికేషన్ స్వర్ణబిందు ప్రాశన ఉచిత చుక్కల మందును అందిస్తూ వస్తున్నారు. గౌరవ డాక్టరేట్ అవార్డును ప్రస్తుతం ఆయన న్యూఢిల్లీలో జరిగిన వేడుకల్లో అట్టహాసంగా అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి విజయ్ సంప్లా, రాజ్యసభ సభ్యులు నరేష్ బన్సల్, ఐపిఎస్ అధికారి సచిన్‌గుప్తా, నేపాల్ రాష్ట్ర పునర్‌స్థాపన మంచ్ బిష్ణు, ప్రసాద్ బర్శల్, అంతర్జాతీయ సింగర్ బ్రహ్మ పాల్, ఐకానిక్ పీస్ అవార్డు కౌన్సిల్ చైర్ పర్సన్ సుస్మిత పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## గోదావరిపరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-పునరావాస కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
గోదావరిలో వరదు అంతకంతకు పెరుగుతున్న దృష్ట్యా గోదావరి పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భద్రాచలం ఆర్డీవో దామోదర్‌రావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గోదావరి నది వరద ఉధృతిపెరుగుతున్నందున మొదటి ప్రమాద హెచ్చరికలు జారీ చేసే అవకాశాలు ఉన్నందున వరద బాధితులను తరలించే విధంగా పునరావాస కేంద్రాల్లో తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలు, సౌకర్యాలపై ఆదివారం అధికారులకు ఆయన సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా పునరావాస కేంద్రాలైన మంగువాయిబాడువా ఆశ్రమ పాఠశాలను ఆయన సందర్శించారు. ఆశ్రమ పాఠశాలలోని మంచినీటి లభ్యత, కరెంటు సౌకర్యం, వంటషెడ్డు తదితర సౌకర్యాలపై అక్కడ చేస్తున్న ఏర్పాట్లపై పరిశీలించారు. వర్షాలు, వరదలుపట్ల అధికారులు కూడా అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఎటువంటి హాని జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఆయన వెంట దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో ముత్యాలరావు, ఆర్ఐలు ఆదినారాయణ, లక్ష్మయ్య, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మతల్లి దేవాలయం బోనాల మహోత్సవం



**ఖమ్మం కల్చరల్, జులై 21, ప్రభాతవార్త:**
స్థానిక పంపింగ్‌వెల్ రోడ్డులోని పెద్దమ్మతల్లి దేవాలయ కమిటి ఆధ్వర్యంలో ఆదివారం పెద్ద ఎత్తున బోనాల పండుగను నిర్వహించారు. 30వ డివిజన్ పంపింగ్ వెల్ రోడ్డు శ్రీ పెద్దమ్మతల్లి దేవాలయం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలకు పెద్దమ్మతల్లి దర్శనం నిమిత్తం బోనాలను అమ్మవారికి సమర్పించారు. ఖమ్మం జిల్ల ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పెద్దమ్మతల్లి దీవెనలు ప్రజలందరికి అందజేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. అదే విధంగా పెద్దమ్మతల్లి బోనాల మహోత్సవం అత్యంత వైభవంగా జరుపుకుంటున్నారు. అమ్మవారికి ఆషాడ బోనాల పండుగ మహోత్సవంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బోనాలను సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి అనుగ్రహం పొందాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 30వ డివిజన్ కార్పొరేటర్ ముక్కాల కమల విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దమ్మతల్లి దేవాలయ కమిటి శాశ్వత చైర్మన్ బొల్లం సోమయ్య యాదవ్, అధ్యక్షులు బొమ్మ దేవర పిచ్చయ్య అధ్యక్షులు పుణ్యబోయిన శ్రవణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి బండి నవీన్‌కుమార్, ఉపాధ్యక్షులు సారిక రాము, కోశాధికారి ముక్కాలరాజేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కందుకూరు సురేష్, సహాయ కార్యదర్శి అంకతి పాపారావు, గౌరవ సలహాదారులు రుద్రగాని ఉపేందర్, సారిక పాపారావు, కార్యవర్గ సభ్యులు సాయికుమార్, మల్లెల అప్పారావు, రామారావు, పంతులు, దేవరగట్ల విష్ణుమూర్తి, బైరబోయిన వెంకటేష్, వెంకటరమణ పాల్గొన్నారు.

## మధురానగర్‌లో గురుపౌర్ణమి వేడుకలు

**కార్పొరేషన్, జులై 21, ప్రభాతవార్త:**
ఖమ్మంలో గొల్లగూడెం రోడ్డు నందు మధురానగర్ రోడ్డు నెంబర్ 12లో షిర్డీసాయి మందిరంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు షిర్డీసాయి మందిరంలో ఆదివారం గురుపౌర్ణమి సందర్భంగా ఘనంగా వేడుకలను నిర్వహించారు. బాబా వారికి పంచామృతములు,నదిజలాలతో పండ్ల రసాలతో అభిషేకం తదుపరి అలంకరణ విశేషార్చన దర్శనం ఆధ్యాత్మిక సంకీర్తనలు అన్నప్రసాద వితరణ వంటి కార్యక్రమాలు జరిగాయి. సుమారుగా 8వేల మంది భక్తులు పాల్గొని ఈ మహా అన్నదానం కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్క భక్తులకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ కురాకుల నాగభూషణం యాదవ్, వల్లభనేని శ్రీనివాస్, జొనెబోయిన రామారావు, టివి పల్లరాజు, అల్వాల రామనాథం, కార్పొరేటర్ కూరా కుల వల్లరాజు, ఇమ్మడి గోపాల రావు, మేడా నరేందర్‌రెడ్డి, చింతచెరువు వెంకన్న, వాసిరెడ్డి నాగేశ్వరరావు, అన్నదానం చేసిన వారు చంద్రనగేష్, పుల్లారెడ్డి, వంశీ ప్రియ వాళ్లకి ఆలయ కమిటి తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.






**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్**




## న్యూవిజన్‌లో వన మహోత్సవం

**ఖమ్మం విద్యావిభాగం, జులై 21, ప్రభాతవార్త:**
చెట్లే మానవాళి మనుగడకు ఆధారమని తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వనమహోత్సవ కార్యక్రమాన్ని నగరంలోని న్యూవిజన్ పాఠశాలలో శనివారం నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఎండి అబాద్ అలీ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రాంగణంలో అకడమిక్ డైరెక్టర్ సిహెచ్ కార్తిక్ మొక్కలు నాటారు. తదనంతరం వృక్షాలు మన జీవనంలో ఒక భాగమని అవి మనకి ఆత్మీయులని తెలియజేస్తూ పాఠశాల ప్రాంగణంలో ఉన్న వృక్షానికి ఆత్మీయ రాఖీని ధరింపచేశారు. పాఠశాల ప్రిన్సిపల్ అబాద్ అలీ, విద్యార్థి బృందం,ప్రతి ఒక్కరం ఒక మొక్క నాటుదాం అనే నినాదంతో విద్యార్థులు ఉత్సాహంగా మొక్కలు నాటగా ఉపాధ్యాయ బృందం సహకరించారు.

## గురుపౌర్ణమి సందర్భంగా కళాకారులకు సన్మానం

**500 మంది భక్తులకు అన్నదానం**

**కార్పొరేషన్, జులై 21, ప్రభాతవార్త:**



గురుపౌర్ణమి సందర్భంగా ఖమ్మంనగరంలో సాయిబంధు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం కళాకారులను సన్మానించారు. స్వర్గీయ జనా భాస్కర్‌ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సంస్థ ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఆయన జ్ఞాపకార్ధం గురు పౌర్ణమితో పాటు పలు ప్రత్యేక రోజుల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. నిర్వహకులు కార్యక్రమ కన్వీనర్ డాక్టర్ ఆవుకు వెంక టేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వ్యాపార ప్రముఖులు నాళ్ల రంగారావుతో పాటు కళాకారులు సయ్యద్ షఫీ, బీరెల్లి రమణ, కోట్వేశ్వరరావు, గోవిందు తదితరులు భక్తిగీతాలాపన చేశారు. అనంతరం వారిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. మధు అయ్యగారు పూజ కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సుమారు 500 మంది పాల్గొన్నారు.

## రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ ఆధ్వర్యంలో బోనాల పండుగ సంబరాలు

**ఖమ్మం కల్చరల్, జులై 21, ప్రభాతవార్త:**



ఖమ్మంనగరంలో ఆదివారం బాషా పండితుల ఆధ్వర్యంలో మూడు దశాబ్దాలుగా పండితుల పదోన్నతుల కల నెరవేరిన సందర్భంగా బోనాల పండుగ సంబ రాలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక కృత జ్ఞతలు తెలిపారు. రాష్ట్ర పండిత పరిషత్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు వైకు ంఠపు ఉమాదేవి, ప్రధాన కార్యదర్శి యలగందుల సుచరిత, రాష్ట్ర కార్య దర్శి హరి, జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్‌ల ఆధ్వర్యంలో కొత్త మున్సి పాలిటి నుండి దివ్యాంగుల కాలనీ సెంటర్ ముత్యాల గుడి వరకు డప్పువాయిద్యాలతో బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో 57వ డివిజన్ పెద్దలు దయానంద్, మాజీ కార్పొరేటర్ గుంటిమల్ల అరుణ, నల్లస్వరూపరాణి, వసంత, సుజాత, బాల్య, పాల్గొన్నారు.




## నిరాశ్రయురాలుకు ఆర్థిక సహాయం

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 21 :*



మణుగూరు మున్సిపాలిటీలోని విఠల్‌రావునగర్‌లో ఆదివారం రాత్రి కురిసిన భారీవర్షానికి గోగుల జయలక్ష్మి ఇళ్లు కూలిపోవడంతో వారి కుటుంబానికి పలువురు ఆర్థికసహాయం అందజేశారు. మణుగూరు మండలం బావికూనవరం గ్రామానికి చెందిన నవీన్‌బాబు ఆధ్వర్యంలో రూ.5వేల నగదు, 50కేజీల బియ్యం, నిత్యావరసరుకులు అందజేసి రేకుల షెడ్డు ఏర్పాటుచేస్తామని తెలిపారు. ప్రముఖ సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నె రవి, యువజనాయకుడు మట్టపల్లి సాగర్‌యాదవ్‌ల ఆధ్వర్యంలో 25కేజీల బియ్యం, మేముసైతం మిత్రమండలి చారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.3వేలు, బౌద్ధ అభిమానులు ఎ.మంగీలాల్ ఆధ్వర్యంలో రూ.3వేలు, స్థానికులు రూ.1500లు జయలక్ష్మి కుటుంబానికి ఆర్థిక సహాయంగా అందజేశారు. ఆమెను ప్రభుత్వం అన్నిరకాలుగా ఆదుకోవాలని కోరారు.

## శాఖాంభరీ అలంకారంలో అమ్మవారు

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 21 :*



మణుగూరు మండల కేంద్రం అశోక్‌నగర్‌లోని శ్రీభవానీ శంకర దేవాలయంలో ఆషాడ మాసం సందర్భంగా అమ్మవారు శాఖాం భరీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేధ్యాలు పెట్టారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మ వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ అధ్యక్షులు అంకం మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ముువ్వా విజయ్‌బాబుకు ఎమ్మెల్యే పాయం శుభాకాంక్షలు



*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 21 :*

తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ కార్పోరేషన్ చైర్మన్‌గా మువ్వా విజయ్‌బాబు ఆదివారం పదవీబాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుతో పాటు కాంగ్రెస్‌పార్టీ నాయకులు పెద్దఎత్తున తరలివెల్లి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు కేవీరావు, పుచ్చకాయల శంకర్, దొబ్బల వెంకటప్పయ్య, జీవీ తదితరులు పాల్గొన్నారు.

## బ్రైట్‌మైండ్స్‌లో ఫ్రూట్స్‌డే

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 21 :*



మణుగూరు పట్టణంలోని బ్రైట్‌మైండ్స్ ప్లేస్కూల్‌లో ఆదివారం ఘనంగా ఫ్రూట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో రకరకాల ఫ్రూట్స్ ఆకృతులను అలంకరించి పండ్ల యొక్క ఆవశ్యకతను, వాటివలన కలిగే ఆరోగ్య వివరాలను స్కూల్ కరస్పాండెంట్ రాంబాబు విద్యార్థులకు తెలియజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్లేడేలు తగ్గించి కార్మికుల పొట్టగొడుతున్నారు

**- చోద్యం చూస్తున్న గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు**

**- మణుగూరు ఏరియా హెచ్‌ఎంఎస్ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ కోడిపల్లి శ్రీలత**

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 21 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-2లో ప్లేడేలు తగ్గించి కార్మికుల పొట్టగొడుతున్నారని ఏరియా హెచ్‌ఎంఎస్ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ కోడిపల్లి శ్రీలత అన్నారు. ఆమె ఆదివారం విలేకరులతో మాట్లాడారు. యాజమాన్యం ప్రొడక్షన్ కోసం కార్మికులపై అధిక పనిభారం, ఒత్తిడి పెంచుతుందని, ప్లేడేలు మాత్రం తగ్గిస్తుందన్నారు. ప్లేడేలు తగ్గించినప్పటికీ ఏరియా ప్రాతినిధ్య, గుర్తింపు సంఘాలు నోరు మెదపడంలేదన్నారు. రోడ్లు సరిగాలేవని, వర్షానికి బురదమయంగా మారాయని, అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని ఆపరేటర్లు డంపర్లు నడుపుతున్నారన్నారు. అలాంటి కార్మికుల విషయంలో ప్లేడేలు తగ్గిస్తే రెండు సంఘాలు చోద్యం చూస్తున్నాయన్నారు. ఇప్పటికైనా ఏరియా అధికారులు ప్లేడేలను అందరికీ సమానంగా ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో బ్రాంచి ప్రధాన కార్యదర్శి బి.రమేష్‌బాబు పాల్గొన్నారు.

## చేపలవేటకు వెళ్లి వ్యక్తి గల్లంతు

**గాలింపు చర్యలు పర్యవేక్షించిన ఆర్‌డిఓ దామోదర్ రావు**

*పినపాక, జులై 21, ప్రభాతవార్త*



చేపల వేటకు వెళ్లి ప్రమాదవ శాత్తు వాగులో పడి వ్యక్తి గల్లంతైన ఘటన మండలంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పోట్లపల్లి గ్రామానికి చెందిన పాయం నాగేశ్వరరావు (26) గ్రామ సమీపంలోని పెద్దవాగు చెక్‌డ్యాం వద్ద మరోవ్యక్తితో కలిసి ఆదివారం ఉదయం చేపలు పట్టేందుకు వెళ్లాడు. గతకొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పెదవాగు వరద ఉధృతి పెరగడంతో ప్రమాదవశాత్తు ఇద్దరు వ్యక్తులు వాగులో పడి మునిగిపోయారు. ఇద్దరిలో ఒకవ్యక్తి ఈత కొట్టుకుంటూ సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నాడు. మరో వ్యక్తి పాయం నాగేశ్వరరావు మునిగిపోయాడని స్థానికులు కుటుంబ సభ్యులకు తెలిపారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు స్థానికులు కుటుంబ సభ్యులకు తెలిపారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు స్థానిక ఏడూళ్లబయ్యారం సబ్ ఇన్స్‌పెక్టర్ రాజ్ కుమార్, ఎంపిడిఓ రామకృష్ణ, తహసీల్దార్ సూర్య నారాయణ ఘటన స్థలానికి చేరుకుని గల్లంతైన వ్యక్తి ఆచూకీ కోసం గజ ఈతగాళ్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. అధికారులు చెక్‌డ్యాం వద్ద మునిగిన ప్రదేశం నుంచి కిలో మీటర్ మేరకు గాలింపు చర్యలు చేపట్టారు. ఘటన సమాచారం అందుకున్న భద్రాచలం ఆర్‌డిఓ దామోదర్ రావు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు స్వయంగా పరిశీలించారు. వాగు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో ప్రజలు ఎవరూ వాగుల వద్దకు రాకుండా హెచ్చరిక బోర్డులు పెట్టాలని స్థానిక అధికారులను ఆదేశించారు.

## శ్రీ షిర్డి సాయినాధుని ఆలయంలో గురుపౌర్ణమి పూజలు

*అశ్వాపురం,జులై21,ప్రభాతవార్త.*



గురుపౌర్ణమి సందర్భంగా అశ్వాపురం కాలువ బజార్‌లోని శ్రీ షిర్డి సాయినాధుని ఆలయంలో ఆదివారం ఆలయ ధర్మకర్త ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్ నలగట్ల సత్యప్రకాష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం కాకడ హారతి పంచామృత అభిషేకం పుష్పార్చన సాయి చాలీసా పారాయణం ధుని పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో అత్యంత భక్తిశ్రద్దలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో మహా అన్నదానం నిర్వహించారు. అనంతరం మహిళలు ఆషాడమాసం బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు లయన్స్ క్లబ్ సభ్యులు మీరా హుస్సేన్ భక్తులు చిన్నారులు పాల్గొన్నారు.

## గోదావరి పరీవాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా వుండాలి

*అశ్వాపురం,జులై21,ప్రభాతవార్త.*



భద్రాచలం వద్ద గోదావరి వరద ప్రవాహం పెరిగి మొదటి ప్రమాద హెచ్చరికకు చేరువలో వుండటంతో ఆదివారం మండలంలోని గోదావరి వరద ముంపు ప్రాంతాలైన నెల్లిపాక బంజర గ్రామాలలో ఎస్సై తిరుపతిరావు పర్యటించారు. ఈ సందర్భంగా ముంపు ప్రాంతాల ప్రజలకు ఎస్సై పలు సూచనలు చేశారు. గోదావరి వరదలు పెరిగే అవకాశం వున్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా వుండాలని ఏ క్షణానైనా పునరావాస కేంద్రాలకు వెళ్ళేందుకు సిద్దంగా వుండాలని ముందస్తు చర్యలలో భాగంగా పశువులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. ఇంట్లో వస్తువులను ఖరీదైన సామాగ్రిని భద్రపర్చుకోవాలని తెలిపారు. అత్యవసర పరిస్థితిలో 100కు కాల్ చేయాలని తెలిపారు.

## మువ్వా విజయ్‌బాబుకు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ

*అశ్వాపురం,జులై21,ప్రభాతవార్త.*



తెలంగాణ నీటి పారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు చేపడుతున్న మువ్వా విజయ్‌బాబును ఆదివారం హైదరాబాద్‌లో ఎంపీపీ ముత్తినేని సుజాత దంపతులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మవ్వాకు పుష్పగుచ్ఛం అందజేసి శుభా కాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

## మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

*పినపాక, జులై 21, ప్రభాతవార్త*



మండల పరిధిలోని పాండురంగా పురం గ్రామంలో కొప్పుల మురళీ ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ సంస్థ సహకారంతో మెగా రక్తదాన శిబిరం ఆదివారం ఏర్పాటు చేశారు. రక్తదాన శిబిరానికి చింతల బయ్యారం, వెంకట్రావ్‌పేట, మద్దులగూడెం, సింగిరెడ్డిపల్లి మల్లారం పరిసర గ్రామాల నుంచి యువకులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కొప్పుల మురళీ మాట్లాడుతూ ప్రమాదాలు జరిగిన సందర్భంలో బాధితులకు సమయానికి రక్తం అందించడం ద్వారా ప్రాణదానం చేసిన వారు అవుతారని అన్నారు. సాటి మనిషికి ప్రాణదానం చేసే రక్తదానం చేయడం గొప్ప విషయమన్నారు. రక్తదానం చేసిన వ్యక్తి శరీరంలో రక్త ప్రసరణ సాఫీగా జరిగి ఆరోగ్యవంతులుగా ఉంటారని అన్నారు. గుండెపోటు వచ్చే ప్రమాదం తగ్గుతుందన్నారు. సమాజంలో సాటి మనిషికి ఉపయోగ పడే కార్యక్రమాలలో యువత పాల్గొని సహాయ సహకరాలు అందించడానికి ముందుకు రావాలని ఆయన కోరారు. కొప్పుల మురళీ, కొప్పుల లక్ష్మణ్, మునిగల సంతోష్, తోట ప్రవీణ్, బొల్లె నరేష్, జంపయ్య ప్రవీణ్, సతీష్, నాగరాజు, పవన్, శ్రీను, రాజు, కిరణ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ నీళ్లు భద్రాద్రి జిల్లాకు వచ్చేలా కృషి చేస్తా: కూనంనేని



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:** సీతారామ ప్రాజెక్టు నీరు భద్రద్రి కొత్తగూడెం జిల్లాలోని ఏజెన్సీ నియోజకవర్గాల మండలాలకు అందేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తానని కొత్తగూడెం ఎమ్మెల్యే భారత కమ్యూనిష్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం ఇల్లెందులోని రాందేవ్‌బాబా మందిరంలో రైతు సంఘం నాయకులు ఏపూరి బ్రహ్మం ఆధ్యక్షతన రాజకీయపార్టీలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు రీడిజైన్ వల్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని జిల్లా కేంద్రంతోపాటుగా భద్రాచలం, పినపాక, ఇల్లెందు నియోజకవర్గాలతో పాటు మహబూబాబాద్ జిల్లాలోని 4 మండలాలకు అందించాలని ముఖ్యమంత్రిని కోరనున్నట్లు తెలిపారు. ఈ విషయంపై అఖిలపక్షం ఆధ్వర్యంలో సీఎంను కలిసేందుకు కృషి చేస్తానన్నారు. సీతారామ ప్రాజెక్టు విషయంపై అసెంబ్లీలో మాట్లాడుతానని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు. ప్రభుత్వ ఏర్పాటులో జిల్లా వాసులు కాంగ్రెస్ పక్షాన నిలబడి కాంగ్రెస్‌ను గెలిపించారన్నారు. గత ప్రభుత్వ హయాంలోనూ కాంగ్రెస్ పార్టీనే గెలిపింపిచనప్పటికీ పార్టీలు మారారన్న విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లా వాసులకు న్యాయం చేసే విధంగా సీతారామ ప్రాజెక్టు ద్వారా జిల్లాకు అందించాలని పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని రైతాంగానికి సీతారామ నీటిని అందించాల్సిన గురుతర బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. సీతారామ ప్రాజెక్టు జిల్లాకు వచ్చేలా జిల్లాలో పెద్ద ఉద్యమం చేయాలని రైతులు ఉద్యమానికి సమాయత్తం కావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ సదస్సులో గుమ్మడి నర్సయ్య, దిండిగాల రాజేందర్, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, సిపిఎం రైతు సంఘం నాయకులు కాసాని ఐలయ్య, జిల్లా కార్యదర్శి కనకయ్య, సిపిఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు పాయం చిన్న, చంద్రన్న, బానోత్ ఉక్లా, చంద్ర అరుణ, మోహన్‌రావు, దేవరకొండ శంకర్, ఏస్‌ఏ.నభి, పుట్ట ఉపేందర్, నాయిని రాజు, బుర్ర వెంకన్న, బందం నాగయ్య, ఉడుత ఐలయ్య, తాండ్ర లక్ష్మినారాయణ, బ్రాంచి కార్యదర్శి నజీర్ అహ్మద్, రాంసింగ్, రామ్‌చందర్, యాకూబ్‌షావళి తదితరులు పాల్గొన్నారు.

# ఆటో,మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి




**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:** ఆటో,మోటార్ కార్మికులకు భద్రతతో కూడిన సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఇఫ్టూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఐ.కృష్ణ, ఆర్.జనార్ధన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పాతబస్టాండ్‌లోని ఐత ఫంక్షన్ హాల్‌లోఏర్పాటు చేసిన ఆటో,మోటార్ వర్కర్స్ రాష్ట్ర మహాసభకు హాజరై వారు ప్రసంగించారు. రాష్ట్రంలో ప్రభుత్వ చట్టాలు డ్రైవర్ల పాలిట ఉరితాళ్లుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో,మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయడంలో పాలకులు పూర్తిగా విఫలం చెందారని అన్నారు. కరోనా సమయంలో నరేంద్రమోదీ కార్మికుల హక్కలను కాలరాస్తూ నాలుగు లేబర్‌కోడ్‌లను తీసుకువచ్చిందని, కొత్త చట్టం పేరుతో తీసుకొచ్చిన నూతన మోటార్ వెహికిల్ చట్టం ప్రకారం హిట్‌అండ్ రన్ చట్టంతో ప్రడైవర్ల జీవితాలను ఆగం చేస్తుందన్నారు. సంక్షేమ బోర్డు లేకపోవడం వల్ల కార్మికులు అనారోగ్యాలకు గురై దుర్భర జీవితాలను గడుపుతున్నారని బ్యాంకుల ఫైనాన్స్, విచ్ఛలవిడి జరిమానాలు, ట్యాక్స్‌ల రూపంలో కార్మికులు ఆర్థికంగా చతికిలబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఇవ్వాల్సిన లైసెన్సులను ప్రయివేటు పరం చేసి వ్యాపారం మొదలెట్టిందన్నారు. పాతపద్దతిలోనే లైసెన్సులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హాలో బాగంగా ఆటో కార్మికులకు నెలకు రూ.12000 జీవన భృతిని ఇవ్వాలన్నారు. మోదీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు పరం చేస్తూ ప్రభుత్వ ఉద్యోగులు పదవివిరమణ పొందిన వారి స్థానంలో తిరిగి భర్తీ చేపట్టలేని పరిస్థితికి చేరుకుందన్నారు. 2019 మోటార్ వెహికిల్ చట్టం ప్రకారం రోడ్డు ప్రమాదంలో యాదృచ్ఛికంగా మరణాలు జరిగినప్పుడు డ్రైవర్లు పారిపోతే హిట్‌అండ్‌రన్ రూ.10లక్షల జరిమానా, పదేళ్ల జైలుశిక్ష వంటి దుర్మార్గమైన చట్టాన్ని మోదీ తీసుకొచ్చారిన అన్నారు. ట్యాక్సుల పేరుతో డబ్బులు వసూళ్లు చేస్తున్నప్పటికీ రహదారుల మరమ్మత్తులు మాత్రం చేపట్టకపోవడం శోచనీయమన్నారు. ఫలితంగా దేశలో ఓ సర్వే ప్రకారం రోజుకు లక్షా అరవైవేల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. కార్మికులంతా ఐక్యంగా హక్కుల కోసం పోరాడాలని పిలవునిచ్చారు. ఈ రాష్ట్ర మహాసభలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ కార్మికుల సమస్యలను అసెంబ్లీలో మాట్లాడుతానని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గౌని నాగేశ్వర్‌రావు, రాసుద్దీన్, కొక్కు సారంగపాణి, డి.ప్రసాద్, లింగ్య, జటంగి వెంకన్న, మోహన్‌రావు, మోతుక్కూరి మల్లికార్జునరావు, తోడేటి నాగేశ్వర్‌రావు, కొప్పుల శ్రీనివాస్, ఉప్పలయ్య, సుధాకర్, ఎనగంటి రమేశ్, అంజన్న, ధనుంజయ్, రామిశెట్టి నర్సింహారవు, సామేలు, రాజులోథ్, ఎన్నం నరసయ్య, రేసు కృష్ణ, అంజయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# రాయల మృతి ప్రజా ఉద్యమాలకు తీరనిలోటు



**గుండాల, ప్రభాతవార్త:** సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్(ప్రజాపంథా) కేంద్రకమిటీ కంట్రోల్ ఛైర్మన్, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు రాయల చంద్రశేఖర్ మృతి ప్రజా ఉద్యమాలకు తీరనిలోటని పార్టీ జిల్లా నాయకులు మాచర్ల సత్యం, డివిజన్ కార్యదర్శి ఈసం శంకర్, జిల్లా నాయకులు వాంకుడోత్ అజయ్, గుండాల, ఆల్లపల్లి మండలాల సంయుక్త కార్యదర్శి శాంతయ్య అన్నారు. ఆదివారం మండలంలోని మఠంలంక గ్రామంలో రాయల చంద్రశేఖర్ సంతాప సభను ఏర్పాటు చేశారు. ముందగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమర్జెన్సీ సమయంలో చదువును పక్కనపెట్టి రహస్య జీవితానికి వెళ్లాడని మణుగూరు, అశ్వాపురం, సత్తుపల్లి, ఆశ్వారావుపేట ప్రాంతాలలో ప్రతిఘటన దళంలో పనిచేశాడని అన్నారు. అనంతరం లీగల్‌గా ఖమ్మం, వరంగల్ జిల్లాలో పనిచేశాడన్నారు. తన 50సంవత్సరాల విప్లవోద్యమంలో ఎన్నో ఉద్యమాలు చేపట్టి పేదలకు బాసటగా నిలిచారని, పార్టీ అభ్యున్నతికి ఆయన చేసిన కృషి మరువలేదని తెలిపారు. ఆయన ఆశయాల సాదనకు అంతరాలు లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభలో తెల్లం రాజు, ఈసం కృష్ణ, సనప కుమార్, పూనెం మంగయ్య, లక్ష్మయ్య, బొర్ర వెంకన్న, యనగంటి గణేశ్, ఈసం సింగన్న, జగన్, చంద్రన్న, కల్తీ రామన్న, కుంజ నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## మర్చిపోయిన మొబైల్‌ఫోన్‌ను అప్పగించిన ఆర్టీసీ సిబ్బంది

**కార్పొరేషన్, జులై 21, ప్రభాతవార్త:** సూర్యపేట నుంచి ఖమ్మం వరకు ప్రయాణం చేసిన ప్రయాణికురాలు బస్సులో మర్చిపోయిన ఆండ్రాయిడ్ మొబైల్ సెల్‌ఫోన్‌ను భద్రంగా ప్రయాణికురాలికి ఆర్టీసి సిబ్బంది అప్పగించి ఆర్టీసి బస్సులో ప్రయాణం భద్రతకు, భరోసాకు మార్గమని నిరూపించారు. ఆదివారం సాయంత్రం సూర్యపేట నుండి ఖమ్మంకు ప్రయాణం చేసిన ఖమ్మంనగరం మామిళ్లగూడెం ప్రాంతానికి చెందిన సరిత అనే ప్రయాణికురాలు పొరపాటున బస్సులో మర్చిపోయిన తన ఆండ్రాయిడ్ మొబైల్‌ఫోన్‌ను పూర్తి వివరాలను బస్‌స్టేషన్‌లో స్టేషన్ మేనేజర్‌కు తెలియజేయగా బస్సు సిబ్బందిని అప్రమత్తం చేసిన స్టేషన్ మేనేజర్ ఆకుతోట శ్రీనివాసరావు బస్ కండక్టర్ సహాయంతో దొరికిన అండ్రాయిడ్ మొబైల్ ఫోన్‌ను తిరిగి సదరు



మహిళా ప్రయాణికురాలికి స్టేషన్ మేనేజర్ కార్యాలయంలో అప్పగించడం జరిగింది. ఆర్టీసీ ప్రయాణం ద్వారా తమకు పోయిన అండ్రాయిడ్ మొబైల్ ఫోన్ దొరకటం పట్ల హర్షం వ్యక్తం చేసిన ప్రయాణికురాలు సరిత జై ఆర్టీసి జైజై ఆర్టీసి అంటూ భద్రతకు నమ్మకానికి చిరునామాగా ఉన్న ఆర్టీసి బస్సుల్లోనే ప్రయాణించాలని నినదించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి పాత బస్టాండ్ మేనేజర్ ఆకుతోట శ్రీనివాసరావు, సెక్యూరిటి కానిస్టేబుల్ అంకతి రమేష్, బస్ కండక్టర్ సత్యనారాయణ, ప్రయాణికురాలు సరిత, వారి బందువులు ఆర్టీసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు ప్రభాకర్ మృతి



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు దళిత సంఘం నాయకులు చీకుర్తి ప్రభాకర్ గుండె పోటుతో ఆదివారం మృతి చెందినట్లు టీఎమ్మార్పీఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు మేకల శ్యామ్ మదిగ పేర్కొన్నారు. పట్టణంలోని 9వార్డుకు చెందిన చీకూర్తి ప్రభాకర్ తాపీమేస్త్రీగా పనిచేస్తూ ఎమ్మార్పీఎస్ నాయకుడిగా సంఘం అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. ప్రభాకర్ మృతిపట్ల టీఎమ్మార్పీఎస్ నాయకులు సంతాపాన్ని వ్యక్తం చేసి మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతిని వ్యక్తం చేశారు. ప్రభాకర్ మృతి సంఘంకు తీరని లోటని పేర్కొన్నారు.

## ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కృషి చేస్తా



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** ఆర్యవైశ్యుల అభ్యున్నతికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేశ్ పేర్కొన్నారు. ఆదివారం ఆర్యవైశ్య సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ప్రమాణ స్వీకారం అనంతరం ఆయన మాట్లాడారు. జిల్లాలో ఆర్యవైశ్యులు ఎంతో మంది ఆర్థికంగా ఇబ్బందులను ఎదర్కొంటున్నారాన్నరు. ఆర్యవైశ్యులను ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అందరిని సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్తానన్నారు. నిరుపేద ఆర్యవైశ్యుల సమస్యలను గుర్తించి వారికి ప్రభుత్వ పరంగా అందాల్సిన సంక్షేమ పథకాలను అందేలా కమిటీ ఆధ్వర్యంలో కృషి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పోరేషన్‌ను ఏర్పాటు చేసిన నేపథ్యంలో ఆర్యవైశ్యుల సమస్యలను ఎప్పటికప్పుడు కార్పోరేషన్ ఛైర్మన్ దృష్టికి తీసుకళ్తామని పేర్కొన్నారు. నూతన కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన నగేశ్‌ను ఇల్లెందు మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పొద్దుటూరి నాగేశ్వర్‌రావు, ఆర్వపల్లి రాధాకృష్ణ, యువజన విభాగం అధ్యక్షుడు నరేంద్రుల ఆనుబాబు, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, గౌరిశెట్టి పురుషోత్తం, యెలుగూరి మధు, రామిడి శంకర్, విలేకరులు బత్తుల రాధాకృష్ణ, ఆవుల భాస్కర్‌రావు, పాల్గొన్నారు.

## ముువ్వాకు కాంగ్రెస్ నాయకుల సన్మానం



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ కార్పోరేషన్ ఛైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన మువ్వ విజయ్‌బాబును ఇల్లెందు కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, జాఫర్, పింగళి నరేశ్, పి.వెంకటేశ్వర్లు, సీఎహ్. శ్రీనివాస్‌లు శాలువాలు, జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. ఆదివారం నీరుపారుదల శాఖ కార్పోరేషన్ ఛైర్మన్‌గా మువ్వ విజయ్‌బాబు ప్రమాణ స్వీకారంకు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. నీటిపారుదల శాఖ ఛైర్మన్‌గా రాష్ట్రంలోని నీటిపారుదల రంగాన్ని మరింత అభివృద్ధి చేస్తారని ఆకాంక్షించారు.

## ఘనంగా బండారు హనుమంతు వర్ధంతి

*కొణిజర్ల,జులై21,ప్రభాతవార్త:*



కొణిజర్ల గ్రామ మాజీ సర్పంచ్ సిపిఐ సీనియర్ నాయకుడు కామ్రేడ్ బండారు హనుమంతు నాల్గోవర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం సిపిఐ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా నాయకులు పాల్గొని కామ్రేడ్ హనుమంతుల స్థూపానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ అమరజీవికామ్రేడ్ హనుమంతు ఆశయాల సాధనకు పాటుపడాలని కోరి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో యర్రబాబు, వారి కుమారులు బండారు మల్లికార్జున్‌రావు, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు రైతు సంఘం మండల సహాయ కార్యదర్శి తండు సోమయ్య, కార్మిక సంఘం నాయకులు తోటపల్లి సీతారాములు, గొడ్డుగొర్ల శ్రీను, రాంబాబు, అబ్దుల్ రజాక్, రేగళ్ళ రమేష్, బత్తుల రేణుక తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరులో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



*కల్లూరు, జులై 21, ప్రభాతవార్త*

కల్లూరు పట్టణ పరిధిలోని శ్రీ షిరిడి సాయి రామ ధ్యాన మందిరం నందు ఆదివారం గురు పౌర్ణమి సందర్భంగా ఆలయ కమిటి సభ్యుల ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. ఆదివారం తెల్లవారుజామున ఐదు గంటలకు ఉదయ హారతితో ప్రారంభమైన కార్యక్రమాలు, పంచామృతాభిషేకాలు, చందనాభిషేకం, పుష్పాభిషేకంతో పాటు అష్టోత్తర శతనామ పూజలు ఆలయ పూజారి యలమంచిలి మధుసూధన శర్మ నిర్వహించారు. అనంతరం దాతల సహకారంతో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్ష కార్యదర్శులు ఎన్‌సిహెచ్. శేషాచార్యులు, కొప్పారపు బలరామ్, గుగులోతు బావాజీ, గార్లపాటి శ్రీనివాసరావు, బొగ్గరపు మురళి, సోంటి రాంబాబు, చిత్తలూరు నరేష్, పసుమర్తి శ్రీనివాసరావు, చారుగుండ్ల సందీప్, రాచమల్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద చెరువు అలుగు వద్ద, తాళ్ళూరు వెంకటాపురం గ్రామాల మధ్య అలుగు బ్రిడ్జిల ఎత్తు పెంచాలి

*కల్లూరు, జులై 21, ప్రభాతవార్త*

కల్లూరు పెద్ద చెరువు సమీపంలో అలుగువైపున ఉన్న రహదారిపై ఉన్న లో లెవెల్ బ్రిడ్జిను హై లెవెల్ బ్రిడ్జిగా నిర్మించాలని సిపిఎం పార్టీ మండల కమిటీ ప్రభుత్వాన్ని ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేసింది. లక్ష్మీపురం టూ కల్లూరుకు రాకపోకలు కొనసాగించాలంటే పెద్ద చెరువు ఉన్న అలుగు సమీపంలో ఉన్న బ్రిడ్జి పై నుండే కొనసాగించాల్సి ఉంటుందని, అంతే కాకుండా చెరువు ఆయకట్టుకు వెళ్ళే రైతులు కూడా ఇదే రహదారిని ఉపయోగించాల్సి ఉందని, ఏ పాటి కొద్ది వర్షం వచ్చిన చెరువు నుండి అలుగు పారే అవకాశం ఉందని, దీంతో నిత్యం వందలాది మంది రైతులు లక్ష్మీపురం గ్రామవాసులు, విద్యార్థులు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని, ఈ సమస్యపై గత ప్రభుత్వంలో ఉన్న మంత్రులకు, ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు ఇచ్చినా పట్టించుకోలేదని ఆరోపించారు. రైతుల ఇబ్బందులు, రైతుల, ప్రజల, విద్యార్థుల ఇబ్బందులను తొలగించాలని జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయిలు దృష్టి పెట్టి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటి సభ్యులు తన్నీరు కృష్ణార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## లంకాసాగర్ ప్రాజెక్టును సందర్శించిన జాయింట్ కలెక్టర్

*పెనుబల్లి, జులై 21, ప్రభాతవార్త*

మండల పరిధిలోని మధ్య తరహా జలాశయం లంకాసాగర్ ప్రాజెక్టును ఆదివారం జాయింట్ కలెక్టర్ మధుసూధన్ నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ అధికారులతో ప్రాజెక్టు యొక్క ఆయకట్టు వివరాలను, నీటి లభ్యత తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అధిక వర్షాల కారణంగా వస్తున్న వరద ఉధృతిని దృష్టిలో ఉంచుకుని తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు పలు సూచనలు చేశారు. లంకాసాగర్ ప్రాజెక్టు డ్యాంపై సందర్శకులను అనుమతించ వద్దని ఇరిగేషన్ అధికారులకు ఆదేశించారు. డ్యాం పైన మరమ్మత్తులు చేయకపోవడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అధికారులు నిత్యం జాగ్రత్తగా పర్యవేక్షించాలని ఆదేశించారు. జేసి వెంట ఆర్డిఓ



రాజేంద్రగౌడ్, తహశీల్దార్ గంటా ప్రతాప్, ఇరిగేషన్ డిఇఇ రామారావు తదితరులున్నారు.

## దమ్మపేటలో జిల్లా స్థాయి అథ్లెటిక్ ఎంపికలు



*దమ్మపేట, జూలై 21 ప్రభాతవార్త:*

మండల కేంద్రం దమ్మపేటలో ఆదివారం జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు జరిగాయి. స్థానిక ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ గ్రౌండ్‌లో జరుగుతున్న ఎంపిక పోటీలను కళాశాల ప్రిన్సిపాల్ జాను నాయక్ ఒలంపిక్ జెండా ఊపి పరుగుపందెంను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జోరుగ వర్షం పడుతున్న కూడా జిల్లా నలుమూలల నుండి క్రీడాకారులు రావటాన్ని అభినందించారు. రానున్న రాష్ట్ర, జాతీయ పోటీలలో పతకాలు గెలుపొంది జిల్లా పేరును జాతీయ స్థాయిలోనిలపాలని అన్నారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె మహీధర్ మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుండి సుమారు 80 మంది అథ్లెట్లు పాల్గొన్నారని ఇందులో నుండి ప్రతిభ కనబర్చిన 20 మందిని ఎంపిక చేశామని వారిని ఆగస్టు 7న హైదరాబాద్, సరూర్‌నగర్‌లో జరగనున్న రాష్ట్ర అథ్లెటిక్స్ పోటీలకు పంపుతామని అన్నారు.

## విద్యా కమీషన్ ఏర్పాటు విద్యారంగ సమస్యలకు పరిష్కారం

*కొణిజర్ల,జులై21,ప్రభాతవార్త:*



గతపాలకుల నిర్లక్ష్యం వలన తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ అస్తవ్యస్థమైందని, అనేక సమస్యలు పరిష్కారం కాకుండా ఉన్నాయని, వాటన్నింటికి పరిష్కారానికి విద్యా కమీషన్ ఏర్పాటు పరిష్కారమని, గత కొన్ని సంవత్సరాలుగా యుటిఎఫ్ డిమాండ్ చేస్తుందని స్థానిక టిఎస్‌యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఆదివారం జరిగిన కొణిజర్ల మండల ఆఫీస్ బేరర్ సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాటానడుతూ తెలంగాణ రాష్ట్రంలో పూర్వ ప్రాథమిక విద్య నుండి యూనివర్శిటీ విద్య వరకు నెలకొన్నటువంటి సమస్యలన్నింటికి ఒక సమగ్ర విధానం రూపొందించడానికి మేధావులు, విద్యావేత్తలు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు, ఉపాధ్యాయ సంఘాల తోటి విద్యా కమీషన్ ఏర్పాటుచేయాలని,రాష్ట్ర ప్రభుత్వం కూడా అదే ఆలోచనతో ఉంది. కాబట్టి త్వరగా కమీషనర్ ఏర్పాటు చేసి సమస్యలకు పరిష్కారం చూపాలని మండల కమిటీ కోరింది. అలాగే ఇటీవల బదిలీ జరిగినటువంటి ఉపాధ్యాయులను వెంటనే రిలీఫ్ చేయాలని, వెబ్ కౌన్సిలింగ్‌లోజరిగిన పొరపాటు వలన నష్టపోయిన ఉపాధ్యాయులకు కూడా న్యాయంచేయాలని, 317 జీవోలో నష్టపోయిన వారికి న్యాయంచేయాలని, ట్రైబల్‌వెల్ఫేర్ ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు పారదర్శకంగా నిర్వహించాలని మండల కమిటీ కోరింది. ఈ సమావేశంలో మండల సీనియర్ నాయకులు, జిడిఎస్‌వి రమణ, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి లాల్‌సయ్యద్, ఎం.ప్రసాదరావు,ట్రెజరర్ ఏ.నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు బిటి.ప్రసాద్, డి.శ్రీనివాస్, ఎస్‌వి.నాగమణి, జి.జమలయ్య తదితరులు పాల్గొన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ ను కలిసిన చామర్తి



*దమ్మపేట రూరల్ ,జూలై 21 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ గా మువ్వా విజయ్ బాబు ప్రమాణ స్వీకారోత్సవ సభకు అశ్వారావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చామర్తి గోపిశాస్త్రి ఆదివారం హాజరయ్యారు. మాజీ డిసిసిబి చైర్మన్ గా పలువురికి ఆనాడు ఎన్నో సేవలు అందించిన మువ్వా విజయ్‌బాబు కు కాంగ్రెస్ ప్రభుత్వంలో నీటి అభివృద్ధి సంస్థ చైర్మన్ గా పదవీభాద్యతలు అప్పగించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ముందుగా హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్‌లో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవంలో శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చం అందించారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో నెలకొని యున్న నీట సమస్యలగురించి చైర్మన్ దృష్టికి తీసుకువెళ్ళారు. పట్టణానికి చెందిన వేదపండితులు కామవరపు విజయమారుతీ శర్మ తన కుమారుడు పూజన్‌శర్మ తో కలిసి వేదమంత్రోశ్ఛరణతో శుభాశ్సిసులు తెలిపారు. పల్లువస్త్రములు అందించారు. కార్యక్రమంలో పట్టణానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, యరగొర్ల రాధాకృష్ణ, సాయిల నర్సింహారావు, కోటగిరి సత్యంబాబు, రావు రవిశంకర్, చిన్నశెట్టి మధు, నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజిల్ భక్షి,మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ సర్ధార్, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మసేవా సదనంలో అన్నదానం



*అశ్వారావుపేట రూరల్, జూలై 21 ప్రభాతవార్త:*

మండల కేంద్రం అశ్వారావుపేటలో గల అమ్మసేవా సదనంలో ఆదివారం వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. లయన్స్‌క్లబ్ సభ్యులు చల్లా రామారావు పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులకు లయన్స్‌క్లబ్ సభ్యులతో కలిసి భోజనాలు పెట్టారు. ఈ కార్యక్రమంలో డి దుర్గారావు, కొఠారు చలపతిరావు, మార్కండేశ్వరరావు, ఆశ్రమ నిర్వాహకురాలు అనసూయ తదితరులు పాల్గొన్నారు

## బుగ్గవాగు ప్రవాహాన్ని సందర్శించి పరిశీలించిన జడ్పీ సీఈవో



**కారేపలి, జూలై 21, ప్రభాతవార్త :**
సింగరేణి మండలంలో భారీ వర్షాలకు వాగులు ప్రవాహ స్దితిని ఉన్నత అధికారులు ఎప్పటికప్పుడు పరిస్దితిని సమీక్షించారు. ఆదివారం సింగరేణి మండలం కొత్త కమలాపురం గ్రామ పంచాయితీ పరిధిలో గల బుగ్గవాగు ప్రవాహాన్ని జడ్పీ సీఈవో వినోద్, ఎంపీడీవో ఇతర అధికారులు పరిశీలించారు. ఈ సందర్బంగా భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు. మండలంలో తొడితలగూడెం, కమలాపురం గ్రామాల చెరువు కట్ట నాణ్యతను అధికారులు అడిగి తెలుసుకున్నారు. అఇక వర్సాలు కురుస్తున్నందున ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. ప్రమాదకరంగా ప్రవహిస్తున్న వాగుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో రమేష్, పంచాయితీ కార్యదర్శి ఉమ, అజ్మీర రోజా తదితరులు పాల్గొన్నారు.

## ముువ్వాను కలిసిన కామేపల్లి కాంగ్రెస్ నేతలు

**కామేపల్లి, జూలై 21 ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ డీసీసీబీ చైర్మన్ ముువ్వా విజయ్‌బాబును కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల బాధ్యులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ



సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువా కప్పి సత్కరించారు. అదే విధంగా ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డిని కూడా కలిశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, కామేపల్లి మాజీ సొసైటీ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దేవేండ్ల రామకృష్ణ, మండల యువజన కాంగ్రెస్ నాయకులు మాలోత్ బావుసింగ్, దొడ్ల వేణు, బీసీ సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య, నరసింహానాయక్ పాల్గొన్నారు.

## పాకాల వాగు ప్రవాహ పరిశీలన

**గూడూరు, జూలై 21, ప్రభాతవార్త**
మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో పట్టణ సమీపంలోని పాకాలవాగు ప్రవాహ ఉధృతిని స్థానిక అధికారులు ముందు జాగ్రత్తగా పరిశీలించారు. పాకాల వాగుకు వరదనీరు అందితే అది పట్టణ సమీపంలోని వంతెనపై నుండి పొంగి ప్రవహించే అవకాశం ఉన్నందున ఆదివారం సాయంత్రం తహసిల్దార్ శ్వేత, ఎంపిడిఓ వీరస్వామి, డిటి కోమల వాగు ప్రవాహ ఉధృతిని పరిశీలించారు.

## శాకాంబరి మాత అవతారంలో శ్రీ కోట మైసమ్మ తల్లి



**కారేపలి, జూలై 21, ప్రభాతవార్త :**
ప్రతి సంవత్సరం ఆషాడ మాసం సందర్బంగా కోట మైసమ్మ తల్లి ఆలయంలో అమ్మవారు శాకాంబరి రూపంలో దర్శనమిస్తారు. దీని



కనుగుణంగా కారేపల్లి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామంలో గ్రామంలో కొలువుదీరిన కోట మైసమ్మ తల్లి ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని ఆదివారం శాకంబరి మాతగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఎండోమెంట్ సిబ్బంది భక్తులు రకరకాల కూరగాయలతో పాటు ఆకుకూరలతో అమ్మవారిని ఆలయ ట్రస్ట్ బోర్డు సమక్షంలో అలంకరించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. ట్రస్ట్ బోర్డు చైర్మన్ పర్సా పట్టాబి రామారావు, పూజారి కైలాశర్మ, పర్స సాయికుమార్, మూడు మోహన్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయానికి బీరువా బహుకరణ



**కారేపల్లి, జూలై 21,, ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన కారేపల్లిలో గల సాయిబాబా ఆలయానికి ఖమ్మంకు చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు మొరిశెట్టి వెంకటేవ్వర్లు, శ్రీదేవి దంపతులు బీరువాను బహుకరించారు. గురు పౌర్ణమి సందర్బంగా ఆదివారం సాయిబాబా ఆలయ కమిటీకి రూ. 9వేలు విలువైన బీరువాను మొరిశెట్టి వెంకటేశ్వర్లు దంపతులు సాయిబాబా ఆలయ కమిటీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితులు నాగసాయిశర్మ, సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు బుచ్చిబాబు, ఇందుర్తి సురేందర్‌రెడ్డి, యర్రా చక్రపాణి, గంగరబోయిన యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ముువ్వాను కలిసిన మండల నాయకులు



**కారేపల్లి, జూలై 21, ప్రభాతవార్త :**
రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ ముువ్వా విజయ్‌బాబును ఆదివారం కారేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి తమ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్‌గా పదవి బాధ్యతలు స్వీకరణ మహోత్సవంలో జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు పాల్గొని పూల బొకేతో ముువ్వా విజయ్ బాబును అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంట కారేపల్లి కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరరావు, గుగులోత్ శ్రీను, ఎండి యాకూబ్ అలి, తోగర శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## బిక్యాతండాలో గురు పౌర్ణమి వేడుకలు



**కారేపలి, జూలై 21, ప్రభాతవార్త :**
గురు పౌర్ణమి సందర్బంగా సింగరేణి మండలం అప్పాయిగూడెం గ్రామ పంచాయితీ పరిధిలోని బిక్యాతండా గ్రామంలో కొలువై ఉన్న సాయిబాబా ఆలయంలో ఆదివారం ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఉదయం నుంచి సాయిబాబా విగ్రహానికి వివిధ రకాల అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక హారతి, ధూపాలు సమర్పించారు. సింగరేణి గ్రామానికి చెందిన గణిత నారాయణ లక్ష్మి ప్రసన్న దంపతులు సాయిబాబా విగ్రహ అభిషేక కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేకంగా గురు పౌర్ణమి పురస్కరించుకొని పూజలు నిర్వహించారు. వందలాది మంది భక్తులు సాయిబాబాను దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయలంలో గణితి నారాయణ ఆధ్వర్యంలో గ్రామస్తులందరి సహకారంతో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తలారి చంద్రప్రకాష్, జడ వెంకటేశ్వర్లు, సూర్యదేవర వెంకటేశ్వర్లు, యర్ర చక్రపాణి, సాయిరాం, తురక నారాయణ, ఓం బూబ్, బానోత్ హరి, అజ్మీర్, సురేష్, వాంకుడోత్ మోతిలాల్, శివ, చందర్, రాంకి, నగేష్, కృష్ణ, కిరణ్, శివ, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మారెమ్మ తల్లికి బోనాల సమర్పణ





**కారేపల్లి, జూలై 21,, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని కొత్త కమలాపురం గ్రామంలో కొలువై ఉన్న ఎర్ర మారెమ్మ తల్లికి ఆదివారం గ్రామస్తులు బోనాలు సమర్పించారు. ఆషాడ మాసం అమ్మవారికి అత్యంత ప్రీతిపాత్రమైనది కావడంతో బోనాలు సమర్పించి పూజలు నిర్వహించి యోగక్షేమాలు కోరుకుంటారు. కొత్త కమలాపురంలో ఉదయం నుంచి చిన్న పెద్ద తేడా లేకుండా వర్షం సైతం లెక్కచేయకుండా మహిళలందరూ అమ్మవారికి అంబలి నైవేధ్యంగా తయారు చేసుకొని తలపైన బోనంతో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎర్ర మారెమ్మ తల్లి ఆలయ పూజారి అచ్చుతానందశర్మ, భక్తులు వడ్డే అనంతరామయ్య, తాత సతీష్, విశ్వేశ్వరరావు, గమిడి నర్సింహారావు, వడ్డే రంగారావు, గుత్త నర్సయ్య, రామకృష్ణ, రోశయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కాల్వ సుజాతను కలిసిన ఆర్యవైశ్య నాయకులు

**వైరా, జులై21, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత కొత్తగూడెం నుంచి హైదరాబాద్ వెళుతూ మార్గం మధ్యలో పాత బస్టాండ్ భాస్కర్‌పాన్‌షాప్ దగ్గర ఆర్యవైశ్య సంఘ సభ్యులు కలిశారు. కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కలిసిన వారిలో ఆర్యవైశ్య ప్రముఖులు మిట్టపల్లి రాఘవరావు, అనుమోలు రామచంద్రరావు, రాజేష్, మాలే ఆనంద్, రాయల నారాయణరావు, రంగా రమేష్, తాటికొండ రాము, వెంపటి రంగారావు, మాజేటి సాంబశివరావు తదితరులు ఉన్నారు.

# బేతుపల్లి, లంకా సాగర్ చెరువులకు భారీగా చేరిన నీరు

చెరువులు, వాగులను పరిశీలించిన అధనపు కలెక్టర్, ఆర్డీవో -అధికారులను అప్రమత్తం చేసిన అదనపు కలెక్టర్





*సత్తుపల్లి, జూలై 21, ప్రభాతవార్త:*
బంగాళాఖాతం ఏర్పడిన వాయుగుండం ప్రభావంగా గత ఐదు రోజులుగా ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షాలకు సత్తుపల్లి నియోజవకర్గంలోని మధ్యదరా ప్రాజెక్టులైన బేతుపల్లి చెరువు, లంకా సాగర్ చెరువులకు భారీగా వర్షపు నీరు చేరి నిండుకుండులా తలపిస్తున్నాయి. వీటితో పాటు పలు గ్రామాల్లో చెరువుల్లో, వాగుల్లో వర్షపునీరుతో పొంగి పొర్లుతున్నాయి. ఈ చెరువుల్లో నీటి సామర్థ్యాన్ని మించి వర్షపు నీరు చేరడంతో అలుగులు పారడంతో పాటు వీరి గేట్లను నీటి పారుదలశాఖ అధికారులు ఎత్తివేయడం జరిగింది. ఈ రెండు మధ్యదరా చెరువులతోపాటు నియోజకవర్గంలోని త ల్లాడ, సత్తుపల్లి, కల్లూరు, వేంసూరు, పెనుబల్లి మండలాల్లోని చిన్న, పెద్ద చెరువుల్లో వర్షపు నీరు భారీగా చేరి అలుగులు పడి నీరు వృధాగా బయటకు వెళ్తున్నాయి. ఈ వర్షం తెరపిలేకుండా కురువడంతో కొన్ని ప్రాంతాల్లో చెరువుల్లో భారీగా నీరు చేరడంతో అట్టి చెరువు లోతట్టు ప్రాంత ప్రజలను జాగ్రత్తగా ఉండే విధంగా సంబంధితశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఖమ్మం జిల్లా అధనపు కలెక్టర్ మధు సుధన్‌నాయక్, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్‌గౌడ్‌లు అధికారులను అప్రమత్తం చేశారు. నియోజకవర్గంలో పలు మండలాల్లో నిండిన చెరువులను వారు పరిశీలించారు. సరిహద్దు నియోజకవర్గంలో పురాతన పెద్ద వాగు ప్రాజెక్టు వరదల ఉధృతికి రెండు రోజుల క్రితం రెండు రోజుల క్రితం పూర్తిగా కొట్టుకు పోవడం జరిగింది. ప్రాణ నష్టం ఏమీ జరగనప్పటికీ ఇక్కడ అన్నదాతలకు తీరని నష్టం జరిగింది. ఈ ప్రాంతాల్లో ఈ వర్షాల ప్రభావంగా ఎక్కడా ఏ ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలనే దృష్టితో నిండిన చెరువులు, వాగులను అధనపు కలెక్టర్ మధుసుధన్‌నాయక్, ఆర్డీవో రాజేంధర్ గౌడ్‌లు ప్రత్యేక దృష్టి సారించి అధికారులను అప్రమత్తం చేశారు.

## బేతుపల్లి, లంకా సాగర్‌లను సందర్శించిన అదనపు కలెక్టర్ :

బారీ వర్షాలకు నీటి సామర్ధ్యం కన్నా మించి అలుగులు పడిన బేతుపల్లి పెద్ద చెరువు, లంకా సాగర్ ప్రాజెక్టులను అదివారంజిల్లా అధనపు కలెక్టర్ మధుసుధన్‌నాయక్, ఆర్డీవో రాజేంధర్ గౌడ్‌లు పరిశీలించారు. బేతుపల్లి చెరువు నీటి సామర్థ్యం 16 అడుగులకు గాను 17 అడుగుల నీరు చేరింది. అలాగే లంకా సాగర్ చెరువు నీటి సామర్థ్యం 16 అడుగులకు గాను 16.5 అడుగుల నీరు చేరింది. వీటితో మండలాల్లో పలు చెరువుల్లో నీటితో నిండి అలుగులు పడుతున్నాయి. ఈ వర్షం ఇంకా రెండు మూడు రోజుల పాటు ఉంటాయని వాతావరణ శాఖ హెచ్చరించడంతో లోతట్టు గ్రామాల్లోని నివాసముండే ప్రజలను వర్షాలు తగ్గేంత వరకు అప్రమత్తంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, నీటి పారుదల మరియు పలు శాఖల అధికారులకు వారు సూచించారు ఈ వర్షాలకు చెరువులు నిండి కాలువలలో నుండి పారుదలఉండటంతో రహదారుల మీద లో బ్రిడ్జిల మీదుగా నీరు వెళ్లడంతో రహదారులు పలు చోట్ల కనిపించకుండా ఉన్న ప్రాంతాల్లో ప్రమాద హెచ్చరిక బోర్డులు పెట్టాలని, లోతట్లు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండే చర్యలు చేపట్టాలని అధనపు కలెక్టర్ మధుసుధన్‌నాయక్, ఆర్డీవో రాజేంధర్ గౌడ్‌లు సంబంధితశాఖ అధికారులకు సూచించారు. దుద్దిపూడి, కందుకూరు గ్రామాల మధ్య బ్రిడ్జి పై నుండి నీరు వెళ్లడం మూలంగా ఈ రె ండు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే అడిసర్లపాడు, కొండిగట్టు గ్రామాల మధ్యలో ఉన్న బ్రిడ్జి వద్ద కూడా నీరు రోడ్డుపై పారడం మరియు ఇలాగే నియోకవర్గంలో దాదాపు ఏడెనిమిది ప్రదేశాల్లో రహదారుల మీదుగా నీరు వెళ్లడంతో ప్రజలు, ప్రయాణికులు ఇటువైపు వెళ్లకుండా సూచిక బోర్డులు ఏర్పాటు చే యాలని సంబంధిత అధికారులకు వారు ఆదేశించారు. అదే విధంగా ఈ వర్షాల ప్రభావంగా గ్రామాల్లో సీజనల్ వ్యాధులు రాకుండా స్పెషల్ ఆఫీసర్‌లు బ్లీచింగ్ చల్లించి పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా, ప్రజలు ఆరోగ్యంగా ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు. వారి వెంట ఐబి ఈఈ శ్రీనివాసరెడ్డి, పెనుబల్లి, వేంసూరు డీఈలు రామారావు, మరియన్న, తహసీల్దార్ యోగీశ్వరారవు, ఎంపిడివో సీహెచ్ .నాగేశ్వరరావు, ఆర్‌ఐలు నరేష్, జానిమియాలు ఉన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## జక్కంపూడిని పరామర్శించిన తుమ్మల తనయుడు



*తల్లాడ, జులై 21, ప్రభాతవార్త*
ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, తుమ్మల ప్రధాన అనుచరుడు అయిన జక్కంపూడి కృష్ణమూర్తిని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యుగంధర్ ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా



కోలుకోవాలని ఆకాంక్షించారు. జక్కంపూడితో ఉన్న స్నేహాన్ని కుటుంబ సభ్యుల ద్వారా పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో యూటిఎఫ్ జిల్లా మాజీ నేత సామినేని రమేష్, జక్కంపూడి కుమారులు రాము, కిషోర్, సామినేని రామప్పారావు, దీవెల బాబు తదితరులు పాల్గొన్నారు. అలాగే వైరా మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వేమిశెట్టి నాగన్న, కేతేపల్లి భాస్కర్, గృహ నిర్మాణశాఖ వర్క్ ఇన్స్‌పెక్టర్ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు బొగ్గుల వెంకటరామిరెడ్డి, చింపల రాజు తదితరులు కృష్ణమూర్తిని పరామర్శించారు.

## బాధితురాలికి సీఎం రిలీఫ్ ఫండ్

*తల్లాడ, జులై 21, ప్రభాతవార్త*



సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద మంజూరైన చెక్కును ఆదివారం గొల్లగూడెంలో మాజీ సర్పంచ్ దుండేటి శాంతా కుమారి బాధితురాలు తేళ్ళపుట్ట రమ్యకు అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద దరఖాస్తు చేయగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ద్వారా మంజూరు కావడంతో గొల్లగూడెంలో రూ. 16,500/-లు విలువగల చెక్కును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకుడు ముత్తారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫొటో ట్రేడ్ ఎక్స్‌పో పోస్టర్లు ఆవిష్కరణ



*తల్లాడ, జులై 21, ప్రభాతవార్త*
హైద్రాబాద్ ఎల్‌బి నగర్ కెబిఆర్ కన్వెన్షన్ హాల్ నందు జులై 26, 27, 28 తేదీలలో నిర్వహించే ఫొటో ట్రేడ్ ఎక్స్‌పోకు తల్లాడ మండల ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ పోస్టర్లను తల్లాడ ఎస్సై బి. కొండలరావు, జిల్లా అధ్యక్షులు వేములూరు నాగరాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ మండల అధ్యక్షుడు ప్రశాంత్, కార్యదర్శి శీలం కరుణాకర్‌రెడ్డి, సభ్యులు గురిజాల నారాయణరావు, ఓంకార్, చిట్టెం రామారావు, గోపిశెట్టి నరేష్, గుమ్మా రామకృష్ణ, ఇతర ఫొటోగ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.

## చప్టాలో కూరుకుపోయిన తాటి మట్టల తొలగింపు

*కల్లూరు, జులై 21, ప్రభాతవార్త*



కల్లూరు పట్టణంలోని పెద్ద చెరువు చప్టాలో కూరుకుపోయిన తాటి మట్టలను అధికారులు సిబ్బందిచే ఆదివారం తొలగించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ చంద్రశేఖర్, పోలీస్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాగం ప్రభాకర్ చౌదరి, మట్టా రామకృష్ణ పాల్గొన్నారు.

## ముద్దునూరులో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



*తల్లాడ, జులై 21, ప్రభాతవార్త*
మండల పరిధిలోని ముద్దునూరు శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు భాస్కరాచార్యులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. వివిధ గ్రామాల నుండి భక్తులు పాల్గొనగా, కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ అనుమోలు పాండురంగారావు, అనుమోలు రామారావు, అన్నం కోటారెడ్డి, పసుమర్తి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## పినపాకలో చంద్రశేఖర్ సంస్మరణ సభ

*తల్లాడ, జులై 21, ప్రభాతవార్త*



మండల పరిధిలోని పినపాక గ్రామంలో ఆదివారం రాయల చంద్రశేఖర్ సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు ఎస్‌కె. లాల్‌మియా చంద్రశేఖర్ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వి.రవి, జానీ, రంజాన్, మాధవరావు, మోదిన్‌షా తదితరులు పాల్గొన్నారు.

## రూపే కార్డుల అవకతవకలపై విచారణ జరపాలి

*తల్లాడ, జులై 21, ప్రభాతవార్త*



తల్లాడ సొసైటీలో గతంలో జరిగిన రూపే కార్డుల అవకతవకలపై విచారణ జరపాలని మల్లవరం మాజీ సర్పంచ్ ఎర్రి నరసింహారావు రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. రూపే కార్డు అక్రమాలకు పాల్పడ్డ వారిపై నేటి వరకు చర్యలు తీసుకోలేదని, వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తోట మురళి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యాను అభినందించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



**కామేపల్లి, జూలై 21 (ప్రభాతవార్త):** తెలంగాణ ఇరిగేషన్ ప్రాజెక్టు చైర్మన్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన ఖమ్మం జిల్లాకు చెందిన మాజీ డీసీసీబీ డైరెక్టర్ చైర్మన్ మువ్వా విజయ బాబును ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, డీసీసీబీ డైరెక్టర్ జగగం కోటేశ్వరరావు ఆదివారం అభినందించారు.హైదరాబాదులో జరిగిన ప్రత్యేక అభినందన కార్యక్రమంలో పాల్గొనడానికి కామేపల్లి మండలం నుండి దాదాపు 100మందికి పైగా పార్టీ నాయకులు, కార్యకర్తలు వివిధ వాహనాలలో వెళ్ళి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ.... డీసీసీబీ చైర్మన్‌గా బ్యాంకు అభివృద్ధికి ఎంతో సేవలు చేశారని, గత సార్వత్రిక ఎన్నికలలో ఇల్లందు నియోజకవర్గ ఇన్‌ఛార్జీగా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేశారని,ఏ పార్టీలో ఉన్నా క్రమ శిక్షణ గల కార్యకర్తగా పని చేసేవారని కొనియాడారు.అనంతరం మువ్వా విజయబాబుకు చైర్మన్ పదవి రావడానికి సహకరించి,బాధ్యతలు అప్పగించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్‌కుమార్, షేక్ ఫత్తే మహమ్మద్, పులిగండ్ల మాధవరావు, తోటకూరి శివయ్య,బానోతు నర్సింహా నాయక్, మేకపోతుల మహేష్, చల్లా రామకృష్ణ, బండి ఉపేందర్, బద్దల శేఖర్, బండి లక్ష్మీ నర్సు, జలగం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నేడు కళ్యాణ లక్ష్మీ లబ్దిదారులకు చెక్కులు పంపిణీ



**కామేపల్లి, జూలై 21 (ప్రభాతవార్త):** కామేపల్లి రైతు వేదికలో కళ్యాణ లక్ష్మీ లబ్దిదారులకు సోమవారం ఉదయం 10గంటలకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని తహశీల్దార్ సీహెచ్ సుధాకర్ ఆదివారం తెలిపారు.లబ్దిదారులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని ఈ కార్యక్రమాన్నివిజయవంతం చేయాలని ఆయన కోరారు.

## కామేపల్లిలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

### సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు



**కామేపల్లి, జూలై 21 (ప్రభాతవార్త):** మండల కేంద్రమైన కామేపల్లిలో గురు పౌర్ణమి వేడుకలను ఆదివారం సాంప్రదాయబద్ధంగా భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. వేడుకల ను పురస్కరించుకొని స్థానిక షిర్డి సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.ఈ వేడుకలలో ఆలయ కమిటీ చైర్మన్ ఎర్ర నాగార్జున్, పూజారి తాళ్ళూరి జనార్దన్, మొండ్రు పుల్లయ్య గురు స్వామి, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి మంత్రి పొంగులేటి పర్యటనను జయప్రదం చేయండి

**నేలకొండపల్లి, జూలై 21 (ప్రభాతవార్త):** ఈ నెల 22వ తేదీన రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల



మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేలకొండపల్లి మండలంలో పర్యటించనున్నారని, ఈ పర్యటనను కాంగ్రెస్ శ్రేణులు జయప్రదం చేయాలని నేలకొండపల్లి మండల కాంగ్రెస్ నాయకుడు వెన్నపూసల సీతారాములు పిలుపు నిచ్చారు. ఆదివారం నేలకొండపల్లి నందు స్థానిక విలేకరులతో వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ సాయంత్రం 4గంటలకు నేలకొండపల్లి గ్రామం నందు సైడ్ డ్రయిన్ల నిర్మాణం పనులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంఖుస్థాపన చేస్తారని ఆయన చెప్పారు. అనంతరం, 5గంటలకు బైరవునిపల్లి క్రాస్ రోడ్ నుండి కోనాయిగూడెం గ్రామం వరకు వయా పైనంపల్లి, బోదులబండ గ్రామాల వరకు ఏర్పాటు చేయనున్న బిటి రోడ్ల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేస్తారని చెప్పారు. ఆతర్వాత, బోదులబండ గ్రామం లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు కాంపౌండ్‌వాల్ నిర్మాణ పనులకు మంత్రి శ్రీనివాసరెడ్డి శంఖుస్థాపన చేస్తారని ఆయన చెప్పారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటనా కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## రైతు భీమా కోసం దరఖాస్తు చేసుకోవాలి

**కామేపల్లి, జూలై 21 (ప్రభాతవార్త):** ఇంత వరకు భీమా చేసుకొని రైతులు ఆగస్టు 5లోగా దరఖాస్తు చేసుకోవాలని కామేపల్లి ఏవో బి.తారాదేవి ఆదివారం కోరారు.జూన్ 28 వరకు కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకం పొందిన రైతులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.భీమా చేసుకున్న రైతులు భీమాలో మార్పులు, చేర్పులు, ఆధార్‌లో లేదా నామినీ చనిపోతే మార్పుల కొరకు ఈ నెల 30లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.18సంవత్సరాల నుంచి 59 సంవత్సరాల లోపు వారు దరఖాస్తు చేసుకొనుటకు అర్హులని అన్నారు.దరఖాస్తు పత్రంకు పట్టాదారు పాసు పుస్తకం,ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను జతపర్చాలని కోరారు.

## ఎడతెరిపి లేని వర్షంతో వ్యవసాయ పనులకు అంతరాయం



**కామేపల్లి, జూలై 21 (ప్రభాతవార్త):** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో కామేపల్లి మండలంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి.కొద్ది రోజుల నుండి కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షంతో మండలంలో జనజీవనం అస్తవ్యస్తమైంది.ప్రధానంగా చెలల్లో పంటలు వేసే పనులకు వెళ్ళే రైతాంగం వివిధ పనులకు వెళ్ళే కూలీలు ఇండ్లకే పరిమితమైయ్యారు.మరోవైపు ఎడతెగని వర్షాలకు లోతట్టు ప్రాంతాలలో చాలా వరకు పంట పొలాలు నీట మునిగాయని రైతులు వాపోతున్నారు.

## బుగ్గవాగు ప్రవాహం పట్ల అప్రమత్తంగా ఉండాలి...

**కామేపల్లి, జూలై 21 (ప్రభాతవార్త):** కామేపల్లి మండల పరిధిలోని రుక్కితండ, పొన్నెకల్ గ్రామ పంచాయితీల మధ్య



గల బుగ్గవాగు ప్రవాహాన్ని ఆదివారం జడ్పీ సీఈవో వినోద్, ఎంపీడీవో జి.రవీందర్‌లు పరిశీలించారు.ఈ సందర్భంగా పంచాయితీ సెక్రటరీ లావుడ్యా రాజేష్‌ను వారు పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు.బుగ్గవాగు ప్రవాహం పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రజలు, వాహనదారులు భారీ వర్షాలు నేపథ్యంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు కోరారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## బుద్దుని బోధనలు సమాజానికి ఎంతో ఉపయోగం



**నేలకొండపల్లి, జూలై 21 (ప్రభాతవార్త):** బుద్దుని బోధనలు సమాజానికి ఎంతో ఉపయోగమని బిఎస్‌పి జిల్లా అధ్యక్షుడు పెద్దపాక వెంకట్ వెల్లడించారు. గురు పూర్ణిమ (ఆషాఢ పౌర్ణమి) దినోత్సవంను పురస్కరించుకుని ఆదివారం నేలకొండపల్లి లోని బౌద్దస్తూపం వద్ద భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆషాఢ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత బుద్దుడి విగ్రహం, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటం వద్ద పలువురు ప్రముఖులు పూలు జల్లి ప్రార్థనలుచేసారు. ఈ స ందర్భంగా పెద్దపాక వెంకట్ మాట్లాడుతూ ఆషాఢ పౌర్ణమిని బుద్దిస్టులు ధమ్మ చక్ర పరివర్తన రోజు (ఆషాఢ పౌర్ణమి) గురుపౌర్ణమిగా భావిస్తారని ఆయన చెప్పారు. ఈ రోజు బుద్దిస్టులకు ఎంతో పవిత్రమైనదని ఆయన చెప్పారు. సత్యాన్ని సత్యాంగా చెప్పిన విశ్వగురువు తథాగత బుద్దుడని ఆయన చెప్పారు. లోకకళ్యాణం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప ప్రవక్త బుద్దుడు అని ఆయన చెప్పారు. ధర్మాన్ని ప్రజలకు భోదించమని చెప్పిన మహనీయుడు జగద్గురువు బుద్దుడని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి జిల్లా నాయకులు పగిడికత్తుల ఈదయ్య, నాయకులు కట్టెకోల వెంకటేశ్వర్లు, పెద్దపాక వెంకటేశ్వర్లు, బొడ్డు బాబూరావు, రాయపూడి నారాయణరావు, శ్రీకాంత్, జస్వంత్, నవీన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



**నేలకొండపల్లి, జూలై 21 (ప్రభాతవార్త):** గురు పౌర్ణమిని పురస్కరించుకుని ఆదివారం నేలకొండపల్లి లోని షిర్డిసాయి బాబా మందిరం, సత్యసాయిబాబా ధ్యాన మందిరం నందు భక్తులు గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా మందిరాలలో భక్తులు పూజలు చేసి భజనలు చేసారు. అలాగే, మందిరం నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేసారు. ఈ కార్యక్రమాలలో



నేలకొండపల్లి, కొత్తకొత్తూరు, బోదులబండ గ్రామాల మాజీ సర్పంచ్‌లు వంగవీటి నాగేశ్వరరావు, వల్లాల రాధాకృష్ణ, అనగాని అనిత, భక్తులు గెల్లా జనార్దన్‌రావు, కనమర్లపూడి బదిరినారాయణ, అయ్యప్ప శ్రీను, గరిణే చంద్రమౌళి, అక్కినేని నాగేశ్వరరావు, అవర్ల, రావెళ్ళ వెంకటేశ్వర్‌రావు, గెల్లా జోగయ్య, వెంకటరామారావు పాల్గొన్నారు.

# పెదవాగు విపత్తుపై ఉలిక్కిపడ్డ కేంద్రం

**రంగంలోకి నేరుగా "ఎన్‌సిడిఎస్"**

**జాతీయ డ్యామ్‌సేఫ్టీ చట్టానికి నిప్పుపెట్టారు**

**అందుకే ప్రాజెక్ట్ కొట్టుకు పోయింది**

**బాధ్యులైన ఇంజనీర్లపై క్రిమినల్ కేసులు**

**కోటిన్నర అక్రమంపై విచారణకు అవకాశం**








**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

వేలాది కుటుంబాలకు అన్నంపెట్టే ప్రతిష్ఠాత్మక పెదవాగు ప్రాజెక్ట్ వరదల్లో కొట్టుకుపోయింది. ఎస్ఈ-ఈఈ-డిఇఇ-ఎఇ., లపై నీటిపారుదల ఉన్నతాధికారులు చర్యలు మొదలెట్టారు. రేపోమాపో వారిని సస్పెండ్ చేస్తారు కూడా. అంటే దీన్ని బట్టి మనకు అర్థం అవుతున్నది ఏమంటే..,ఈ విధ్వంసం వెనుక జలప్రళయంతో పాటు, ఎంతోకొంత ఇరిగేషన్ ఇంజనీర్ల తప్పిదాన్నీ ప్రభుత్వమే ప్రత్యక్షంగా అంగీకరిస్తున్నది. అందుకే వారిపై అభియోగాలు నమోదయ్యాయి. ఈ కోణంలో సమస్యని అధ్యయనం చేసినప్పుడు ఢిల్లీ నుంచి పెదవాగు దాకా అడుగడుగునా చేతగాని తనం, చేష్ఠలుడిగిన నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తున్నది. స్థానిక ఇరిగేషన్ డివిజన్ ఒక్కటే కాదు నేటి ఈ దుస్థితికి భారత ప్రభుత్వాన్ని కూడా నిందించాల్సిందే.

### పెదవాగు విపత్తుపై ఉలిక్కిపడ్డ కేంద్రం

పెదవాగు కొట్టుకుపోవడం వెనుక గల కారణాలను వెదుకుతున్నప్పుడు కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖ నిర్లక్ష్యమే ప్రధానంగా తారసపడుతుంది. అదేమిటో చూద్దాం. దేశవ్యాప్తంగా ఉన్న మొత్తం 5745 రిజర్వాయర్ల రక్షణ కోసం పార్లమెంట్ ఉభయ సభలు ఒక బిల్లుపెట్టి "డ్యామ్‌సేఫ్టీ ఏక్ట్-2021 (నెంబర్:41ఆఫ్2021) పేరుతో పటిష్ఠ చట్టాన్ని తీసుకొచ్చారు. పైన పేర్కొన్న 5745 ప్రాజెక్టులకు గాను ఇందులో 293 పైగా నూరేళ్ళూ నిండినవే. అందువల్ల జాతీయ స్థాయిలో సాగునీటి రిజర్వాయర్లకు రక్షణ ప్రధానమనే ఆలోచనతో ఒక ప్రత్యేక చట్టాన్ని ఆమోదించారు. ఇందులో పొందుపరచిన ప్రధాన అంశాలను గమనిస్తే.,కేంద్రజలవనరుల సంఘ ఛైర్మెన్ నేతృత్వంలో "నేషనల్ కమిటీ ఆన్ డ్యాం సేఫ్టీ(ఎన్‌సిడిఎస్)" ఒకటి కాన్‌స్టిట్యూట్ చేయబడుతుంది. ఇది "నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్‌డిఎస్‌ఎ)" ని అపాయింట్ చేస్తుంది. దీనికి కేంద్రజల్‌శక్తి మంత్రి ఛైర్మెన్‌గా, రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉంటారు. కాగా ఎన్‌సిడిఎస్ డ్యాంల భద్రతకోసం పాలసీలు తయారుచేస్తే, వాటిని క్షేత్రస్థాయిలో అమలుజరిగేలా చూడాల్సిన బాధ్యత ఎన్‌డిఎస్‌ఎ ది. "స్టేట్ డ్యాం సేఫ్టీ ఆర్గనైజేషన్" లు పైన పేర్కొన్న సంస్థలతో సమన్వయపరచుకుంటూ ముందుకు వెళ్లాలి. ఇదీ ప్యాట్రన్.

### ఈ సేఫ్టీ సంస్థల బాధ్యతలేమిటి ?

డ్యాం సేఫ్టీ చట్టం చెప్పిన ప్రధాన అంశాలిలా ఉన్నాయి. దేశంలోని అన్ని ప్రధాన రిజర్వాయర్ల మీదా "పటిష్ఠమైన నిరంతర నిఘా(సర్వయిలెన్స్)" ఉంచి తీరాలి. ఇది మొదటిది. ఇక రెండోదేమంటే.,తరచూ వాటి నాణ్యతలపై తనిఖీలు. మూడవది అవసరమైన మరమ్మత్తులు చేసి సమగ్ర నిర్వహణ చేయడం దీన్నే ఆపరేషన్ అండ్ మైంటెనెన్స్ అంటాం. అదేవిధంగా డ్యాంలు విధ్వసం కాకుండా చేపట్టాల్సిన అన్ని జాగ్రత్తలపై స్పష్టమైన అధ్యయనం. సంస్థాగత మరమ్మతులు. ఈవిభాగంలోనే స్పెసిఫికేషన్స్ ఇచ్చారు. అదేమంటే.,వర్షాకాలానికి ముందు ఆ తరువాత కూడా ప్రతీ రిజర్వాయర్‌ని తనిఖీ చేసి సంబంధిత నిపుణులు ఆ నివేదికను ఎన్‌డిఎస్‌ఎ కి అందించాలి. ఇలా ప్రధాన అంశాలను చట్టంలో ఇమిడ్చారు.

### ఏ ఒక్క నిబంధనా ఇక్కడ అమలు కాలేదు

పై చట్టం నిర్దేశించిన ఏ ఒక్క జాగ్రత్తనీ కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోని సంస్థలు పెదవాగు ప్రాజెక్ట్ విషయంలో అనుసరించలేదు. పైగా దీన్ని గాదావరి రివర్ మేనేజ్‌మెంట్ వారికి స్వాధీనపరచారనే విషయాన్ని మరచిపోరాదు. జరక్కూడని ఘోరం జరిగిపోయింది. తాజా పర్యవసానంతో కేంద్రజల్‌శక్తి మంత్రిత్వ శాఖ ఖంగుతిన్నది. నేషనల్ కమిటీ ఆన్ డ్యాం సేఫ్టీ వారు నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీని నిద్రలేపారు. ఎన్‌డిఎస్‌ఎ డైరెక్టర్ (గేట్స్ డిజైన్) రాహుల్‌కుమార్ సింగ్ శనివారం నాడు రాష్ట్ర డ్యాం సేఫ్టీ ఆర్గనేజేషన్ కి లేఖ రాశారు. ఈ విపత్తుకి ప్రధాన కారణాలు అన్వేషించి తమకు నివేదిక ఇవ్వాలంటూ ఆయన చేతులు కాలాక ఆకులు పట్టుకున్నారు. చట్టం వచ్చి మూడేళ్ళయింది..పెదవాగు కేంద్రప్రభుత్వ అజమాయిషీలోకి ఎప్పుడో వెళ్ళింది అయినా దీన్ని ఆ సెంట్రల్ సేఫ్టీ ఆర్గనైజేషన్లేవీ పట్టించుకోలేదు. 50ఏళ్ల వయసొచ్చిన ఈ రిజర్వాయర్‌మీద ఎంత శ్రద్ధపెట్టాలి. అదేమీ లేదు ఒక్కసారికూడా తనిఖీలుగానీ నిఘా గానీ సలహాలు సంప్రదింపులు గానీ అస్సలు అస్సలు ఈ వైపుకే రాలేదెవరూ. మరి ఇంత పగడ్బందీ చట్టాలుండి ఏం లాభం. ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌ని కాపాడుకోలేకపోయామే. సాగునీటి పారుదల స్టేట్ సబ్జెక్ట్ అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఊపిరిపోసిన ఆ సంస్థల సూచనలు పాటించాలని సెంట్రల్ ఏక్ట్‌లోనే వివరించారే. అసలు వాళ్ల సూచనలూ లేవు.,రాష్ట్ర నీటిపారుదల యంత్రాంగం బాధ్యతా లేదు. వెరసి పెదవాగులో ఆనకట్ట కొట్టుకుపోయింది. చట్టం ప్రకారం సెంట్రల్ ఆర్డనైజేషన్స్ పట్టించుకోకపోవడంతో ఎంత మూల్యాన్ని చెల్లించుకోవాల్సి వచ్చింది.

### కోటిన్నర ఖర్చుపై విచారణ

జిఆర్ఎంబికి చెప్పాచేయకుండా కోటిన్నర నిధులను అడ్డగోలుగా ఖర్చుచేసినట్లు చూపించిన ఉదంతంమీద జిఆర్ఎంబి సీరియస్‌గా ఉన్నట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. దీనిపై ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించే అవకాశాలున్నాయని, దీన్ని కప్పిపుచ్చుకుంటే వారి అసమర్థత బయటపడుతుంది కాబట్టి చర్యలు తప్పవని అంటున్నారు.

### బాధ్యులైన ఇంజనీర్లపై క్రిమినల్ కేసులు

డ్యాం సేఫ్టీ ఏక్ట్‌లో పేర్కొన్న నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించే అధికారులపై క్రిమినల్ కేసులు పెట్టేందుకు ప్రొవిజన్స్ ఇచ్చారు. ఇంజనీర్లు లేదా ఉద్యోగులెవరైనా రక్షణ విధులకు అడ్డుకోవడం (అబ్‌స్ట్రక్షన్), లా..డైరెక్షన్స్‌కి అనుగుణంగా నడుచుకోకపోవడం, చేస్తే ఏడాది జైలుశిక్షతో పాటు జరిమానా కూడా. వీరి నిర్లక్ష్యంతో డ్యాంలు తెగిపోయి ఏదేని ప్రాణ నష్టం జరిగిన పక్షంలో అది రెండేళ్లకు పెరుగుతుంది. ఐతే ఈ క్రమినల్‌కేసుకు సంబంధించిన ఫిర్యాదులు ప్రభుత్వాలు (కాగ్నిజబుల్ అఫెన్సెస్) మాత్రమే ఇవ్వాల్సి ఉంటుంది. కొసమెరుపేమంటే అశ్వారావుపేట ఇరిగేషన్ సబ్‌డివిజన్ అధికారులతో పాటు ఇఇ మీద కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక చర్యలకు పూనుకున్నందున, పెదవాగు కొట్టుకుపోవడానికి వీరూ బాధ్యులనే విషయాన్ని అధికారికంగా స్పష్టంచేసింది. సరే ఆ తర్వాత జరిగే విచారణలో ఇది నిజం కాదని కూడా రుజువుకావచ్చు, లేదా క్రిమినల్ ఛార్జెస్ దాకా వెళ్లవచ్చు.

---

# ఆలోచింపజేసిన నిశ్శబ్దమా నీ ఖరీదు ఎంత నాటిక





**ఖమ్మం కల్చరల్, జులై 21, ప్రభాతవార్త:**

ఖమ్మం భక్తరామదాసు కళాక్షేత్రంలో ఆదివారం రాత్రి నెలనెలా వెన్నెల కార్యక్రమంలో ప్రదర్శించిన నిశబ్ధమా నీ ఖరీదు ఎంత నాటిక ప్రేక్షకులను ఆలోచింపజేసింది ప్రేక్షక హృదయాలను కట్టిపడేసిన నిశ్శబ్దమా నీ ఖరీదు ఎంత? ప్రేక్షకులను అక్రమ సంబంధం నేరంకాదని చట్ట ప్రకారంగా ఎవరిని శిక్షించేది లేదని ఉన్నత న్యాయస్తానం ఐపిసి నుండి 497 సెక్షన్ తొలగించింది. దీనితో కళ్ళ ముందర భార్య భర్త ఎవరైనా సరే మరొకరితో సంబంధం ఏర్పరుచుకుంటే శిక్షించలేని నిస్సహాయత ఏర్పడింది. కావలిస్తే ఈ కారణంగా విడాకులు ఇచ్చుకునే వెసులు బాటు కల్పించింది మరి నైతిక విలువల మాటేమిటి ? వివాహ వ్యవస్థ పవిత్రత మాటేమిటి? మరి అక్రమ సంబందాల ఘర్షణలో నలిగిపోతున్న పిల్లల భవిష్యత్తు ఏమిటి? ప్రశ్నించుకుంటే జవాబు శూన్యం, చట్టమే ఈ స్వేచ్ఛనిస్తే ఇక వీటిని ఆపేదెవరు? ఈ సమాజం ఎటుపోతుంది? దీన్ని ఎవరు ప్రశ్నించరే? అనే ప్రశ్న నుండి నాటిక ప్రేక్షకుల్ని అణువణువు ఆలోచింపజేసింది. నటీనటులు ప్రదర్శించిన ప్రతిభాపాటవాలు ప్రేక్షకులను మంత్రముగ్దులను చేశాయి. ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిధులుగా హాజరైన జాబిశెట్టి పాపారావు అమరగాని వెంకటేశ్వరగౌడ్‌లు మాట్లాడుతూ అప్రతిహతంగా పట్టువదలని విక్రమార్కుడులాగా 83నెలలుగా నిండు వెన్నెలను కురిపిస్తున్న నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంతటి వర్షంలో కూడా ప్రేక్షకుల అండదండలు ఉండటం వెన్నెల కార్యక్రమానికి ఉన్న కమిట్మెంట్ కారణమని అభినందిచారు. ఈ కార్యక్రమానికి ముందు స్థానిక కళాకారులు సత్యానంద, శేఖర్, ఇజ్రాయిల్, గోవిందు, ప్రజానాట్యమండలి బృందం సినీ అభ్యుదయ జానపద గీతాలాపన చేశారు. నిర్వహకులు అన్నబత్తుల సుబ్రహ్మణ్యకుమార్, కె.దేవేంద్రలు మాట్లాడుతూ ఆగస్టు 9,10,11 తేదిల్లో నెలనెల వెన్నెల వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మూడు రోజుల పాటు పరిషత్ ఆహ్వాన నాటిక పోటీలు నిర్వహించబోతున్నట్లు ప్రకటించారు. ఈ మూడు రోజులు జరిగే నాటక మహోత్సవాలను ఖమ్మం పట్టణ ప్రజలు ప్రేక్షకులు తిలకించి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా మిమిక్రీ సుధాకర్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, నిర్వహకులు మోటమర్రి జగన్మోహన్రావు, నామ లక్ష్మినారాయణ వేముల సదానంద్, నందిగామ కృష్ణ మారుతి కొండలరావు, వీరబాబు, శశిధర్, పాల్గొన్నారు.









## ఉపాధ్యాయుల బదిలీల అప్పీలను పరిష్కరించాలి

**-పీవోను వినతిపత్రం సమర్పించిన టీపీటీఎఫ్**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



గిరిజన సంక్షేమ శాఖ బదిలీలకు సంబంధించిన వివిధ కేటగిరిల ఉపాధ్యాయుల అప్పీలను పరిష్కరించాలని సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్‌కు తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషణ్ (టీపీటీఎఫ్) జిల్లా కమిటీ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. గత బదిలీలలో సూపర్ న్యూమరరీ పోస్టుల నుంచి రెగ్యులర్ పోస్టులకు సర్దుబాటు చేయబడిన ఉపాధ్యాయులకు ఎన్టైటిల్మెంట్ పాయింట్స్‌లో నష్టం జరుగుతున్నందున అదేవిధంగా గతంలో నాలుగో కేటగిరిలో పనిచేసిన ఉపాధ్యాయులకు నష్టం జరుగుతున్నందున వారికి న్యాయం చేయాలని ఆ వినతిప్రతంలో కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బీ.హరిలాల్, రాష్ట్ర కౌన్సిలర్ బీ.ప్రసాద్‌రావు, ఉపాధ్యాయ దర్శిని పత్రిక సంపాదక వర్గ సభ్యులు మునిగడప రామాచారి, జిల్లా కార్యదర్శులు డీ.ఉమాదేవి, ఎ.రామ్‌చంద్‌లు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెంలో భక్తి శ్రద్ధలతో గురుపౌర్ణమి మహోత్సవం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న శ్రీదత్తశేషసాయిబాబా మందిరంలో ఆలయ 14వ గురుపౌర్ణమి మహోత్స వం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం బాబా వారికి మేలుకొలుపు, కాగడ హారతి, 108 కళశాలతో అభిషేకాలు, నూతన వస్త్రాలంకరణ, అష్టోత్తర పూజ, కుంకుమ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం మధ్యాహ్న హారతి, సాయంత్రం సంధ్యాహారతి, రాత్రి సేజ్ హారతి, తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. గురుపౌర్ణమి సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు బాబా వారిని దర్శించుకుని కుంకుమ పూజా తదితర పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దేవాలయానికి వచ్చిన మహిళలకు, భక్తులకు పసుపు, కుంకుమ, గాజులు ప్రసాదాన్ని అందించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అద్యక్షుడు వీటీవీ రమణారావు, కమిటీ సభ్యులు కెల్లా శేఖర్, కెల్లా ప్రకాష్, బైరెడ్డి జయవెంకటరమణ, శ్రీరాములు, అశోక్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## జోరు వర్షంలో శరణు సాయి శరణు అంటు గురు పౌర్ణమి మహోత్సవ పూజలు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



ఆదివారం గురు పౌర్ణమి మహో త్సవ సందర్భంగా భద్రా ద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంప హాడ్ మం డల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేసిన ఆలయ కమిటీ అర్చకులచే పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద మొత్తంలో పాల్గొనగా.. గ్రామ పెద్దలు డాక్టర్ చెన్నం సత్యనారాయణ, చెన్నం న్రపసాద్ వారి కుటుంబ సమేతంగా పాల్గొనగా, వారితో పాటు గ్రామస్తులు పాపోలు నాగేశ్వరారవు, పద్మవతి దంపతుల చేతుల మీదుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారితో పాటు బూర్గంపహాడ్ మాజీ సర్పంచ్‌లు జక్కం బలరాం, బర్ల నాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ జక్కం సర్వేశ్వరరావు, గ్రామ వైద్యులు లక్కోజు విష్ణు దంపతులు వీరితో పాటు పలువురు గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## వరద ముంపు ప్రాంత ప్రజలకు అండగా ఉందాం: ఎడమ కంటి

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



వరద ముంపు ప్రాంతాల ప్రజలకు అండగా ఉండాలి అంటూ కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గ యువజన నాయకులు ఎడమకంటి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గోదావరి క్రమక్రమంగా పెరుగుతున్నందున, వర్షాలు వరదల కారణంగా లోతట్టు ముంపు ప్రాంతాల ప్రజలను అక్కడున్న పరిస్థితులను బట్టి పినపాక నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న యువజన నాయకులు, కార్యకర్తలు తమ వంతు బాధ్యతగా పినపిక నియోజకవర్గంలో సహాయ సహకారాలు అందించాలని ఆయన తెలిపారు. లోతట్టు వరద ముంపు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తూ, ప్రజలకు, అధికారులకు ఎప్పటికప్పుడు వరద ముంపు పరిస్థితులను తెలియజేసే విధంగా యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు. రాబోయే 2 రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున సీజనల్ వ్యాధుల బారినపడకుండా లోతట్టు పరిసర ప్రాంత ప్రజలకు తగు సూచనలు, సలహాలు, అవగాహన కల్పిస్తూ, అధికారుల దృష్టికి పరిసిర ప్రాంత సమస్యలు గుర్తించి వారు సహాయక చర్యలు తీసుకొనేలా కృషి చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు.

## తండ్రికి తల కొరువు పెట్టిన కూతురు

**-పునర్జన్మ ప్రాప్తిరస్తు కొరకు కొడుకే అవసరం లేదు, కూతురు**

**ఉన్న చాలు అనేలా నిరూపించుకుంటున్న మహిళలు**

సారపాక ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండలం సారపాక మేజర్ గ్రామపంచాయతీ సుందరయ్య నగర్ కాలనీలో నివసించేటటువంటి సమ్మయ్య సారపాక గ్యాస్ కంపెనీలో సెక్యూరిటీ వ్యక్తిగా కొంతకాలం పనిచేసి గత పది నెలలుగా అనారోగ్యంతో మంచానికే పరిమితం కాగా భర్తను బతికించుకోవడం కోసం భార్య తన స్తోమత ఉన్నంతవరకు ఆరోగ్యం మెరుగుపడేలాగా కొంతమేరకు అప్పులు చేసి ఆరోగ్యం మెరుగుపడేటందుకు పలు ప్రైవేట్ ఆసుపత్రులలో చూపిస్తూ కంటికి రెప్పల కాపాడినప్పటికీ నిన్న సాయంత్రం ఐదు గంటల సమయంలో మృతి చెందడంతో కన్నీరు మున్నీరుగా విలపిస్తూ శోక సముద్రంలో ఉన్న కుటుంబానికి మరో లోటు కనబడింది. తల్లిదండ్రులకు కొడుకు తలకొరివి పెడితే పునర్జన్మ ప్రాప్తిరస్తు కలుగుతుందని అప్పట్లో పూర్వీకులు భావించేవారు. కానీ సంతానంగా వారికి కొడుకు లేకపోవడంతో తలకొరువు పెట్టడానికి వారి కుటుంబానికి కొడుకులు లేని కారణంగా కూతురే అతి పేదరికంలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచిన సుందరయ్య కాలనీవాసులు... కనీసం అంత్యక్రియలకు తీసుకెళ్లడానికి వెహికల్ ఖర్చు కూడా పెట్టుకోలేని దీన పరిస్థితిలో ఉన్న వీరి కుటుంబానికి సుందరయ్య కాలనీ పుల్ల కాంట్రాక్టర్ ఏసుబాబు తన ట్రాక్టర్ ఇచ్చి అంత్యక్రియలకు పంపించి తన మానవత్వాన్ని చాటుకున్నాడు. అదేవిధంగా అంత్యక్రియలకు వచ్చిన కుటుంబ సభ్యులకకు, బంధువులకు అంత్యక్రియలో పాల్గొన్న సుందరయ్య కాలనీ వాసులకు భోజన వసతులు కల్పించి ఆ కుటుంబానికి అండగా నిలిచారు.

**-స్మశాన వాటిక లేని సారపాక**

సారపాక మేజర్ గ్రామపంచాయతీగా కొనసాగుతున్నటువంటి సారపాకలో ఎన్నో వేల మంది నివసిస్తున్నారు. మేజర్ గ్రామపంచాయతీలో చనిపోయిన వారిని పెట్టడానికి స్మశాన వాటిక అనేది కరువైంది. గతంలో సారపాకకు భద్రాచలంకి వారధిగా ఉన్న బ్రిడ్జి కింద చనిపోయినటువంటి వ్యక్తులను పెడుతూ అంత్యక్రియలు నిర్వహించేవారు. ఇటీవల సారపాకకు భద్రాచలంకు రెండవ వారధి నిర్మించడంతో అక్కడ అలాంటి వసతులు లేకపోవడంతో పలు విధాలుగా ఇబ్బందులు పడుతున్న సారపాక ప్రజలు.. అదేవిధంగా ఇటీవల పెరుగుతున్న గోదావరి వల్ల కురుస్తున్న వర్షాల వల్ల చనిపోయిన వ్యక్తి దాన సంస్కారాలు ఎక్కడ చేయాలో కూడా అర్థం కాని పరిస్తితిలో నివసిస్తున్న సారపాక మేజర్ గ్రామపంచాయతీ ప్రజలు.. ఇకనైనా ఉన్నత అధికారులు చొరవ తీసుకొని సారపాక మేజర్ గ్రామపంచాయతీలో స్మశాణ వాటికను నిర్మించేటందుకు స్థలాన్ని కేటాయించాలని పలువురు కోరుతున్నారు.



## లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్ఐ రాజేష్

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండలంలో భారీ వర్షాల, గోదావరి వరదల నేపథ్యంలో బూర్గంపహాడ్ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ రాజేష్ కోరారు. మండల వ్యాప్తంగా ఉన్న లోతట్టు ప్రాంతాలలో మండల కేంద్రంలోని అంబేద్కర్ ఎస్సీ కాలనీ నాగినేని ప్రోలు లోతట్టు ప్రాంతాలు, సారపాకలోని మసీద్ ఏరియా సుందరయ్య నగర్ లోతట్టు ప్రాంతాలలో ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బూర్గంపహాడ్ మండలంలో సుమారు 14 మిల్లి మీటర్ల వర్షపాతం నమోదయిందని, సమీపంలోని వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయని, గోదావరి వరద కూడా వేగంగా పెరుగుతూ రెండవ ప్రమాద హెచ్చరిక స్థాయి ఈ రాత్రికి లేదా రేపు ఉదయం చేరే అవకాశం ఉండొచ్చు అని ఆయన తెలిపారు. అత్యవసరమైతే తప్ప ఇంట్లో నుండి ఎవరూ బయటకు రావద్దని వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని, గోదావరి వరదను చూసేందుకు రావద్దని ఆయన సూచించారు. లోతట్టు ప్రాంత ప్రజలు, వరద ముంపు ప్రభావిత ప్రాంతాల ప్రజలు అవసరమైతే పునరావస కేంద్రాలకు తరలిరావాలని సూచించారు.

## అత్యవసరమైత తప్ప బయటకు రాకండి

**-వాగుల ఉధృతంగా ప్రవహిస్తున్నాయి**

**-గోదావరిలో చేపల వేటకు వెళ్లొద్దు**

**-సిఐ రాజువర్మ**

చర్ల ప్రభాతవార్త:

అధిక వర్షాల కారణంగా వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయని కావుల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, వాగుల వద్ద చేపల కోసం వలలు వేసి పట్టవద్దని గోదావరిలో చేపల వేటకు వెళ్లొద్దని సిఐ రాజువర్మ తెలిపారు. సెల్ఫీల కోసం అధికంగా ప్రవహించే వాగులు, వంకలు, చెరువులు, నదుల వద్దకు వెళ్లి ప్రమాదాలకు గురికావద్దని అన్నారు. మండలంలో అధిక వర్షపాతం నమోదైందని దీంతో చిన్న చిన్న వాగులు న్రపమాదస్థాయిలో ప్రవహిస్తున్నాయని, గోదావవరి ఉధృతంగా ప్రవహిస్తుందని, పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సరదాల కోసం పిల్లలు, యువకులు వాగులు, చెరువుల్లో ఈతలు కొట్టడానికి వెళ్ళకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఏదైన అత్యవసరమైతే 100 ఫోన్ కాల్ చేసి తక్షణమే పోలీసువారి సహాయం పొందాలని తెలిపారు. ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తుందని, లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## వరద బాధితులకు అన్ని వేళలా అండగా ఉంటాం

**-కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :





భద్రా చలం వద్ద గోదావరి క్రమక్రమ ంగా పెరుగు తూనే వస్తున్న కారణ ంగా తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృ ద్ధి కార్పొ రేషన్ చైర్మన్ పొదెం వీరయ్య ఆదేశాల మేరకు అన్ని విధాల అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు వాసిరెడ్డి సాంబశివరావు, కలిగినిడి వినోద్ అన్నారు. వరద ప్రభావితమయ్యే సుభాష్‌నగర్ కాలనీ, అశోక్‌నగర్ కొత్తకాలనీ, అయ్యప్పకాలనీ, శాంతినగర్‌కు పొదెం వీరయ్య ఆదేశాల మేరకు యువకులు సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నామని, వరద ప్రభావిత ప్రాంతాలలోని బాధితులు ఏ సమయంలో అయినా సంప్రదించినా స్పందిస్తామని ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.